

ఆదోనికి వగనామం..!



ఆదోని పట్టణం ఏరియల్ వ్యూ

- జిల్లా ఏర్పాటుకు ఒప్పుకోని ప్రభుత్వం
- ప్రజల ఆకాంక్ష పట్టించుకోని రాజకీయ నేతలు
- ప్రత్యేక జిల్లా చేస్తే పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి అవకాశం
- కొరవడిన రాజకీయ నేతల ప్రయత్నాలు
- పెద్ద హరివాణం మండలంతో సరిపుచ్చిన మంత్రివర్గ ఉప సంఘం

☛ ఆదోని చారిత్రాత్మకంగా, రాజకీయంగా ఘన చరిత్ర కలిగిన పట్టణం. 160 ఏళ్ల క్రితం 1865లోనే నాటి బ్రిటీష్ పాలకులు మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. రాయలసీమ జిల్లాల్లో తొలి మున్సిపాలిటీ ఇది. స్వాతంత్ర్యం తరువాత ఏర్పడిన రెవెన్యూ డివిజన్ కేంద్రం.

☛ జిల్లా కేంద్రం కర్నూలుకు 102 కిలో మీటర్ల దూరంలో ఉంది. కలెక్టరేట్, జిల్లా కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లాలంటే ప్రజలకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ఆదోని జిల్లా చేయాలని 2022లోనే ప్రజలు డిమాండ్ చేశారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం లోనైనా జిల్లా అవుతుందని ఆకాంక్షించారు.

☛ ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రా లయం, పత్తికొండ నియోజకవర్గాల కేంద్రా లు, వివిధ గ్రామాల నుంచి కర్నూలు జిల్లా కేంద్రానికి 72 నుంచి 150 కిలో మీటర్లు దూరం అవుతుంది. అదే ఆదోని జిల్లా చేస్తే సగటున 25-40 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. ప్రజలకు ఇది ఎంతో ప్రయో జనకరం.

☛ నంద్యాల జిల్లాలో కలిపిన నంది కొట్కూరు, డోన్ నియోజకవర్గాల ప్రజలు తమను కర్నూలు జిల్లాలో కలపాలని డి మాండ్ చేస్తున్నారు. ప్రజల సౌలభ్యం కోసం ఆ రెండు నియోజకవర్గాలను కర్నూలు జిల్లాలో విలీనం చేసి, ఆదోని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తే నిత్యం కరువుతో తల్లడిల్లే పశ్చిమ పల్లెసీమల్లో అభివృద్ధి వేగం పెరిగే అవకాశాలు మెండుగా ఉండేవి.



ఆదోని మండల పరిషత్ కార్యాలయం

కర్నూలు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాల పునర్విభజన ప్రధాన లక్ష్యం పరిపాలన సౌలభ్యం. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు. పశ్చిమ ప్రాంతం పల్లెసీమ ప్రజలు వివిధ పనుల కోసం దాదాపు 100-150 కిలో మీటర్లు దూరంలోని ఉన్న కర్నూలుకు వెళ్లాల్సిందే. ఆదోని కేంద్రంగా జిల్లా చేస్తే కర్నూలు పూర్వవైభవం కోల్పోతుందనే సాకుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాత రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలను కలుపుతూ ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలని ప్రజలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్నారు. అయితే రాజకీయ నాయకుల నుంచి ఆశించిన మద్దతు కరువైంది. ఫలితంగా మంత్రివర్గ ఉప సంఘం కనీసం పరిగణలోకి కూడా తీసుకోలేదు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాత్రం అప్పుడప్పుడు తన గళం వినిపించారు. మిగిలిన ప్రజా ప్రతినిధులు మంత్రివర్గ ఉప సంఘం వద్ద తమ గళం ఏమాత్రం వినిపించకపోవడంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఆదోని జిల్లా ఆకాంక్ష సాకారం కావాలంటే ప్రజా ఆందోళనకు తోడుగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీసుకు వచ్చినప్పుడే సాధ్యమవుతుంది. గత వైసీపీ హయాంలో చేసి అడ్డగోలు విభజనను సరిదిద్ది ఆదోని జిల్లాను చేసేందుకు మంత్రివర్గం ఉప సంఘం ప్రతిపాదించక పోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదు

కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతం ఆదోని డివిజన్. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని కేంద్రంగా జిల్లా చేయాలని డిమాండ్ ఈనాటి కాదు. 72-75 ఏళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కూడా ఆదోని డివిజన్ కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో ఉండేది. 1952లో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత బళ్లారి నుంచి ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు ప్రాంతాలను కర్నూలు జిల్లాలో విలీనం చేశారు. ఆ సమయంలో ఆదోని కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి కర్ణాటకలోనే ఉంచాలని ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఈశ్వరయ్యస్వామి, జె. నరసింహమూర్తి ఆచారి, కౌతాళం మండల పరిధిలోని బదినేహాల్‌కు చెందిన రంగన్నగౌడ్, ఎమ్మిగనూరుకు చెందిన వై.గాదిలింగన్నగౌడ్ డిమాండ్ చేసినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అయితే అప్పట్లో వారి డిమాండ్ సాకారం కాలేదు. 1968-68లో ప్రకాశం జిల్లా ఏర్పటు చేసిన సమయంలో కూడా అనంతపురం జిల్లా గుంతకల్లు, ఆదోని డివిజన్ కలిపి ఆదోని లేదా గుంతకల్లు కేంద్రంగా జిల్లా చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దివంగత టీజీ వసంత గుప్త జిల్లా సమితి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో కూడా ఈ డిమాండ్ తెరపైకి తెచ్చారు. ఈ తరువాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాల విభజనకు కసరత్తు మొదలు పెట్టినప్పటి నుంచి నంద్యాలతో పాటుగా ఆదోని జిల్లా చేయాలని ప్రజలు ఆందోళనలకు దిగారు. ఇలా 72 ఏళ్లుగా ఆదోని జిల్లా కోసం ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు తప్పా పాలకులు ఆలకించడం లేదు.


మిగతా 6వ పేజీలో



మండల కేంద్రం కాబోతున్న పెద్దహరివాణం గ్రామం

రూ.15 లక్షలకు టోకరా

తక్కువ ధరకు బంగారం వస్తుందని...



కర్నూలు క్రైం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తక్కువ ధరకు బంగారం వస్తుందని నమ్మించి రూ.15లక్షలు కాజేసిన ఉదంతం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులో వచ్చింది. శ్రీనివాస్ అనే వ్యక్తి సంతోష్‌నగర్‌లో బంగారు నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈయన జస్ట్ డయల్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగా.. అందులో ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. తన పేరు మహేష్ అని, హైదరాబాదులో ఉంటానని చెప్పాడు. తాను కర్నూలు పీఎం జ్యువెలరీ దుకాణంలో 15 తులాల బంగారు నగలు కొనుగోలు చేశానని, కొంత నగదు చెల్లించానని, ఇప్పుడు ఆ నగ వద్దనకుంటున్నానని, తక్కువ ధరకు ఇస్తానని నమ్మించాడు. దీంతో శ్రీనివాస్ పీఎం జువెలరి షాపుకు వెళ్లి ఆ ఆర్నమెంటును పరిశీలించాడు. ఆ తర్వాత మహేష్ సూచించిన మేరకు రూ.15లక్షలు నగదును మహేష్ అకౌంటుకు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆతర్వాత మరోసారి పీఎం జ్యువలరి షాప్‌కు వెళ్లి తాను మహేష్‌కు రూ.15లక్షలు చెల్లించాననీ, ఆర్నమెంటు ఇవ్వాలని కోరాడు. దీంతో ఆ మహేష్ ఎవరో తనకు తెలియదని ఫోన్‌లో సంప్రదించి శ్రీనివాస్ అనే వ్యక్తి వస్తున్నాడని, ఈ ఆర్నమెంటును చూపించాలన్నాడని, అంతకు మించి ఆయన ఎవరో తమకు తెలియదని పీఎం జ్యువెలరీ షాపు నిర్వాహకులు చెప్పారు. దీంతో శ్రీనివాస్ ఖంగుతిన్నాడు. తాను మోసపోయానని గుర్తించి టూటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుని పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేరుశనగ ధర పతనం

- గరిష్ఠ ధర రూ.5,784



కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో వేరుశనగ కాయల ధర రోజురోజుకూ పతనమవుతుండటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. అధిక వర్షాలతో ఎకరా పొలంలో పది క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా.. కేవలం 4 క్వింటాళ్లకే దిగుబడి పరిమితమైందని, కనీసం గిట్టుబాటు ధర కూడా రాదేమోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. కర్నూలు మార్కెట్ యార్డులో వ్యాపారులు గరిష్ఠంగా క్వింటానికి రూ.5,732 మాత్రమే చేతుల్లో పెడుతున్నారు. అదే విధంగా ఆముదాలకు గరిష్ఠ, కనిష్ఠ ధరలు రూ.5,732 దక్కింది. మొక్కజొన్నలకు ప్రభుత్వం మద్దతు ధర రూ.2,400 ప్రకటిస్తే.. కేవలం కర్నూలు యార్డులో క్వింటానికి గరిష్ఠ ధర రూ.1,739, మధ్యస్థ ధర రూ.1,702, కనిష్ఠ ధర రూ.1,599 మాత్రమే దక్కింది. ఉల్లిగడ్డలకు మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం క్వింటానికి రూ.1,200 ప్రకటిస్తే.. గరిష్ఠ ధర రూ.1,189, మధ్యస్థ ధర రూ.630, కనిష్ఠ ధర రూ.480 మాత్రమే దక్కింది. ఎండుమిర్చిలోని మంచి రకాలకు ధర క్రమంగా పెరుగుతున్నది. ఎరుపురంగు మిర్చికి క్వింటానికి గరిష్ఠంగా రూ.15,179, మధ్యస్థ ధర రూ.14,801, కనిష్ఠ ధర రూ.2,599 దక్కింది. కొర్రలకు గరిష్ఠ ధర, మధ్యస్థ, కనిష్ఠం రూ.2,222 పలికింది. సజ్జలకు గరిష్ఠ ధర క్వింటానికి రూ.2,285, మధ్యస్థ ధర రూ.2,065 కనిష్ఠ ధర రూ.1,650 ఉంది.



ఉదయం 8 గంటలైనా కోసిగిని కమ్ముకున్న పొగమంచు

మంచు కురిసే వేళలో..

మంచు కురిసే వేళల్లో.. అనే సినీ పాటను తలపించేలా కోసిగి పరిసరాల్లో పరిస్థితి ఉంది. మంగళవారం ఉదయం 9గంటలైనా కోసిగి పట్టణాన్ని పొగమంచు దుప్పటి కప్పేసింది. వాహనదారులు హెడ్‌లైట్ వెలుతురులోనే రాకపోకలు సాగించారు. కోసిగిలోని తిమ్మప్ప, బసవన్న, రంగప్ప కొండలు పొగమంచు వలయంలో ఉదయం 9గంటల వరకు పొగమంచు కమ్మేయడంతో చూపరులను ఆకట్టుకుంది. తెల్లటిపొగ మంచుతో కోసిగి పట్టణం మొత్తం గజగజా వణికింది. ఓ వైపు చలి.. మంచు కప్పేయడంతో ప్రజలు తెల్లవారుజామున రోడ్లపైకి రావడానికి ఇబ్బందులు పడ్డారు. మంగళవారం ఉదయం మంచు కురుస్తున్న దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

● కోసిగి, ఆంధ్రజ్యోతి



పొగమంచులో డి.బెళగల్ ప్రధాన రోడ్డు



పొగమంచు వలయంలో కోసిగి

కులవృత్తులకు ప్రోత్సాహం

- తక్కువ వడ్డీతో రుణ సదుపాయం
- నైపుణ్య శిక్షణ ఇచ్చి పరికరాలు అందజేత
- విశ్వకర్మ పథకానికి విశేష స్పందన
- పథకం అమలులో జిల్లాకు మెరుగైన స్థానం



జిల్లా పరిశ్రమల కేంద్రం

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి విశేష స్పందన లభించింది. సాంప్రదాయ కులవృత్తులను ప్రోత్సాహించి, వారిని ఆర్థికంగా స్థితిమంతులను చేసే దిశగా కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పథకానికి అవసరార్థులు అనూహ్యంగా ముందుకొచ్చారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు, లబ్ధిదారులకు రుణసౌకర్యం, పరికరాల పంపిణీలోనూ కర్నూలు జిల్లా మెరుగైన స్థానాన్ని సొంతం చేసుకుంది.

తక్కువ వడ్డీతో రుణ సదుపాయం

పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ఎంపిక చేసిన 18 కుల వృత్తులకు తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పించి,వారికి కులవృత్తుల్లో మెళకువలు, నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఆధునిక పరికరాలను అందజేస్తారు. 2023 సెప్టెంబరులో ఈ పథకం ప్రారంభమైంది. కర్నూలు జిల్లావ్యాప్తంగా 1.30 లక్షల దరఖాస్తులు అందాయి. వీటిని ఆధార్ ఆధారితంగా మూడు దశల్లో అర్హులను ధ్రువీకరించారు. ఎక్కడికక్కడ అనర్హులను వడబోస్తూ, మొదటి దశలో 97 వేల దరఖాస్తులు, రెండో దశలో 20 వేలు, మూడో దశలో 14వేలుపై చిలుకు మందిని అర్హులుగా గుర్తించగా, చివరి దశలో అర్హత ఆధారంగా 11,880 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చారు.

మూడో స్థానంలో..

రాష్ట్రం మొత్తం మీద ఇంత పెద్ద స్థాయిలో దరఖాస్తుల స్వీకరణ జరగటంతో జిల్లా మూడో స్థానంలో నిలిచింది. నైపుణ్య శిక్షణ అనంతరం దరఖాస్తులను పరిశీలించారు. రుణ సదుపాయానికి గాను 1,629 మంది అర్హత సాధించారు. వీరికి కేంద్రం తరపున రూ.13కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇందులో 1,344 మందికి రూ.10.26 కోట్లు రుణాలు విడుదల చేశారు. దీంతో పాటు 5,250 ఆధునిక పరికరాలను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. రుణాల మంజూరులో రాష్ట్రస్థాయిలో ఆరో స్థానం, పరికరాల పంపిణీలో రెండో స్థానంలో కర్నూలు జిల్లా ఉంది. ఇంకా 285 మందికి ఆర్థిక తోడ్పాటుతో పాటు పరికరాలను త్వరితగతిన అందించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

మంచి స్పందన

ఈ పథకానికి కుల వృత్తుల వారినుంచి మంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులను గుర్తించాం. అందుకు అనుగుణంగానే రుణాల మంజూరు, పరికరాల పంపిణీ జరిగింది. పథకం అమలులో జిల్లా ఉత్తమ స్థానంలో నిలవటం గర్వకారణం.

● అశోక్ కుమార్, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, కర్నూలు

రూ.14.6 కోట్లతో విశ్రామ్ సదన్ భవనం

- మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించిన పవర్‌గ్రిడ్ అధికారులు



విశ్రమ్ సదన్ నమూనా

కర్నూలు హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రోగుల సహాయకులకు వసతి కల్పించేందుకు స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఎదుట పవర్ గ్రిడ్ కార్పొరేషన్ రూ.14.6 కోట్ల సీఎస్‌ఆర్ నిధులతో నిర్మించబడుతున్న విశ్రామ్ సదన్ మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పరిశీలించారు. మంగళవారం కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, అబ్దుల్ రహీమ్, ఎన్‌బీసీసీ బిల్డింగ్ ఆర్కిటెక్ హర్షవర్ధన్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్ చాంబరులో విశ్రమ్ సదన్ మాస్టర్ ప్లాన్ డిజైన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ జీ+3 అంతస్థుల ఆధునిక వసతి భవనం మొత్తం 150 పడకల సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు. కర్నూలు జీజీహెచ్ స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌కు వచ్చే సుదూరమైన రోగుల సహాయకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు 18 నెలల్లో అందుబాటులోకి వస్తుందన్నారు.

నెరవేరిన కల



- బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌కు గ్రీన్‌సిగ్నల్
- పట్టుపట్టి సాధించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- ఐదు మండలాలతో కొత్త డివిజన్
- ఇప్పటికే జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు
- కర్నూలు జిల్లాలోకి డోన్ విలీనం ఇక లేనట్టే

నంద్యాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె ప్రజల ఏళ్ల సాకారం ఇప్పుడు నెరవేరబోతోంది. ప్రత్యేక డివిజన్‌గా గుర్తించాలని ఇక్కడి ప్రజలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తన మార్క్ రాజకీయాన్ని చూపి బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌ను సాధించగలిగారు. కొత్త జిల్లాల పునర్విభజన నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మర్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల పాటు మరో ఐదు రెవెన్యూ డివిజన్‌లు ఏర్పాటుకు తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకు జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా సమీక్షించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలోని డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బనగానపల్లె, అవుకు. కోవెలకుంట్ల, నంద్యాల డివిజన్ పరిధిలోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో కలిపి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌గా రూపాంతరం చెందుతోంది. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు మంగళవారం సచివాలయంలో సమీక్షలో ఆమోదం తెలిపారు. ప్రభుత్వం నుంచి గెజిట్ త్వరలోనే వచ్చే అవకాశం ఉంది.

● ఆ ఐదు మండలాలతో...

ఉమ్మడి కర్నూలు జిల్లాగా ఉన్న సమయంలో బనగానపల్లె నియోజకవర్గం నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో ఉండేది. గత వైసీపీ హయాంలో కర్నూలు, నంద్యాల జిల్లాల మార్పు సమయంలో కొత్తగా డోన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో సంజామల, కొలిమిగుండ్లను చేర్చారు.

మంత్రి బీసీ మార్క్

బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలకు రెవెన్యూ డివిజన్ సమీపంలో లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందని మంత్రి బీసీ గుర్తించారు. ఇదే విషయంపై ఆ ప్రాంత ప్రజలు కూడా మంత్రి దృష్టికి పలుమార్లు తెచ్చారు. దీంతో మంత్రి కూడా ప్రజల సమస్యలు స్థానికంగానే పరిష్కారం కావాలంటే రెవెన్యూ డివిజన్ అందుబాటులో ఉంటేనే మంచిదని భావించి సీఎం చంద్రబాబు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తమ నియోజకవర్గ పరిధిలోని ఆ ఐదు మండలాలతో కలిసి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఏది ఏమైనా కొత్తగా రెవెన్యూ డివిజన్ రావడంలో మంత్రి బీసీ కీలకంగా మారారు. తమ సమస్యలను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి గుర్తించి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు విశేష కృషి చేశారని ఆ ఐదు మండలాల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అతి త్వరలోనే తమ రెవెన్యూ, తదితర సమస్యలను సుదూర ప్రాంతాలైన డోన్, నంద్యాలకు వెళ్లకుండా సమీపంలోని బనగానపల్లెలోనే పరిష్కరించుకునేందుకు అవకాశం దక్కుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు జిల్లాలో డోన్ విలీనం లేనట్టే

కొత్తగా ఏర్పాటయ్యే బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌లోకి డోన్ పరిధిలోని బనగాన పల్లె, అవుకు, కోవెలకుంట్ల మండలాలు చేర్చడంతో.. డోన్ రెవెన్యూ డివిజన్‌లో కేవలం డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలు మాత్రమే మిగిలిపోయాయి. ఇదిలా ఉండగా డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలోకి విలీనం చేయాలని ఇటీవలి కాలంలో డిమాండ్లు వ్యక్తమయ్యాయి. ఒక దశలో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సైతం కర్నూలు జిల్లాలోకి విలీనం చేయా ల్సిందేనని చెప్పిన సందర్భాలు ఉన్నాయి.

మిగతా 6వ పేజీలో

అర్హులందరికీ 'పీఎం ఉజ్వల'

- జేసీ నూరుల్ ఖమర్



కర్నూలు కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధి చేకూర్చాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కమిటీకి సంబంధించిన సమావేశాన్ని జేసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి బీపీఎల్ కుటుంబం ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందే విధంగా చర్యలు వేగవంతం చేయాలని సివిల్ సప్లయిస్ అధికారులను ఆదేశించారు. దీపం పథకం, గ్యాస్ సిలిండర్ డెలివరీపై రాష్ట్ర వ్యాప్తంగా ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయనీ, ఐవీఆర్ఎస్ కాల్స్‌లో కర్నూలు జిల్లా సంతృప్తి శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సెల్‌ఫోన్ మనిషి జీవితంలో అత్యంత కీలకం.. సెల్ లేనిదే అడుగు ముందుకు వేయని స్థితి. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో సెల్‌ఫోన్ వాడకం ఎక్కువ కావడంతో అధికశాతం దుష్పరిణామాలకే దారి తీస్తోంది. చిన్నారులు మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారు. బాల్యం గాడి తప్పుతోంది. తోటి పిల్లలతో దాగుడుమూతలు, చెమ్మాచెక్క, గోళీలు ఆడుకోవడం మానేసి ఆన్‌లైన్‌లో అత్యంత భయంకరమైన గేమ్స్ ఆడటం మొదలుపెట్టారు. క్రమశిక్షణ నేర్పించాలనుకుంటే పిల్లలు ఏమైపోతారోనని తల్లిదండ్రులు ఆందోళనపడుతున్నారు. ఏది మంచో, ఏది చెడో పిల్లలకు చెప్పడమే మానేశారు. హైస్కూల్‌కు వెళ్లాలంటే సెల్‌ఫోన్ కావాలనే దశకు పిల్లలు చేరుకున్నారు. ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి అప్పులు చేసి తిరిగి కట్టలేక, పెద్దలకు చెప్పలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలున్నాయి.



బాల్యం.. సెల్‌మయం..!

- సెల్‌ఫోన్ అధిక వాడకంతో దుష్పరిణామాలు
- డిజిటలైజేషన్ పుణ్యమా అని టెక్నో స్కూళ్లు
- సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్న విద్యార్థులు
- ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడుతున్న చిన్నారులు
- తల్లిదండ్రులకు కడుపుకోత

నంద్యాల హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ పుణ్యమా అని బాల్యం గాడితప్పుతోంది. పుట్టిన బిడ్డకు ఆడుకోవడానికి బొమ్మలు ఇవ్వడం మానేసి సెల్‌ఫోన్ చేతిలో పెట్టడం ఎప్పుడైతే మొదలైందో అప్పుడే బాల్యం గాడితప్పిందని అర్థమవుతోంది. ఒకప్పుడు పిల్లలకు అన్నం తినిపించాలంటే చందమామ కథలు చెప్పేవారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ ఇస్తేకాని అన్నం తినే పరిస్థితిలేదు. తల్లిదండ్రులు సైతం పిల్లల కోరికలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. డిజిటలైజేషన్ పుణ్యమా అని ఎల్‌కేజీ నుంచి టెక్నోస్కూల్స్ అంటూ పిల్లలను టెక్నాలజీ వైపు నడిపిస్తూ యంత్రాల మాదిరిగా తయారుచేయడం పాఠశాల యాజమాన్యాలకు అలవాటైంది. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులంటే భయంలేదు. పెద్దలంటే గౌరవం లేదు. ర్యాంక్‌లే లక్ష్యంగా విద్యాసంస్థలు పోటీపడు తున్నాయి.

బరితెగించే అలవాట్లు నేర్చుకోవడం..

తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బాల్యంనుంచే పిల్లలు బరి తెగించే అలవాట్లు నేర్చుకోవడం ప్రారంభమైంది. ఇదిలా ఉండగా ఉన్నత చదువుల్లో విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండా ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతూ అటు చదువుకో లేక ఇటు ఆర్థికంగా నష్టపోయి తల్లిదండ్రులకు తీవ్ర క్షోభను కలిగిస్తున్నారు. కాలేజీ లో ఫీజుల సాకుతో డబ్బులు వేలకు వేలు ఫోన్‌పే ద్వారా తల్లిదండ్రుల నుంచి వేయించుకొని జల్సాలు చేస్తున్నారు. సాధారణ కుటుంబాలు పిల్లల చదువు కోసం అప్పులు చేసి పిల్లలు ప్రయోజకులు కాకపోగా ఆర్థికభారాన్ని తల్లిదండ్రులపై పెట్టడంతో తల్లిదండ్రులు సైతం ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా స్నేహితులతో అప్పులుచేసి తిరిగి కట్టలేక తల్లిదండ్రులకు చెప్పలేక ఆత్మహత్యచేసుకున్న సంఘటనలు ఉన్నాయి.





ఇలా చేస్తే కొంతమేర నివారించవచ్చు

- పిల్లల చదువుల కోసం ఖర్చుపెడుతున్న తల్లిదండ్రులు పిల్లలకు ఎక్కువగా డబ్బులు ఫోన్‌పే ద్వారా వేయకుండా ఉండాలి. వేసిన డబ్బులకు పిల్లలను లెక్కచెప్పమని అడగాలి.
- పిల్లలు సెలవులకు ఇంటికి వచ్చినపుడు సెల్‌ఫోన్లను పరిశీలించాలి. చిన్నపిల్లలైతే సాధ్యమైనంతవరకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలి. అందుకు ప్రత్యామ్నాయంగా ఏదోరీతిలో పిల్లలను ప్రోత్సహించాలి.
- ఆటలు, స్నేహితులతో కలిసి ఆడుకునేలా ప్రోత్సహిస్తే దుష్పరిణామాలు చోటుచేసుకొనే అవకాశాలుండవు. పిల్లవాడి ప్రవర్తనలో తేడాలు గమనించి కౌన్సెలింగ్ చేస్తే చెడు అలవాట్ల నుంచి దూరమయ్యే అవకాశం ఉంటుంది.
- పిల్లల భవిష్యతు కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చెమటోడ్చి నానా అవస్థలుపడుతున్నారు. స్నేహితుల సహవాసంతో చెడుదారి పట్టకుండా నిగ్రహం కలిగి ఉండి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి. ప్రస్తుతం సమాజంలో ఆన్‌లైన్ గేమ్‌లు యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వీటికి దూరంగా ఉంటేనే యువత భవిష్యత్‌లో రాణించగలుగుతారు. అంతేకాకుండా ఎంచుకున్న లక్ష్యంవైపు సాగుతూ సమాజానికి ప్రయోజకుడు అయ్యే అవకాశం ఉంది.

ఆదోనికి ఎగనామం!

(5వ పేజీ తరువాయి)

తాజా కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడంతో ఆదోని జిల్లా ఏర్పాటుపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. అయితే ప్రజల ఆకాంక్ష, ఆశలు అడియాశలుగా మారాయి.

జిల్లా డిమాండ్ ఎందుకంటే..

- ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలు జిల్లా కేంద్రం కర్నూలుకు దూరంగా ఉండడమే కాకుండా అభివృద్ధి దూరంగా ఉన్నాయి. నిత్యం కరువు, వలసలతో గ్రామీణ ప్రజలు తల్లడిల్లుతున్నారు. ముఖ్యంగా మెజార్టీ పల్లెసీమలు తాగునీటి కోసం తల్లడిల్లాల్సిన దైన్యపరిస్థితి ఉంది. అదే ఈ ప్రాంతమే ఓ జిల్లాగా ఏర్పడితే అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతాయి.
- జిల్లా కేంద్రానికి 100-150 కిలో మీటర్ల దూరంలో ఉండడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ సహా జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉంటుంది. అత్యవసరం, ప్రభుత్వ ఆదేశాలు ఉంటే తప్పా ఆయా శాఖల అధికారులు పర్యవేక్షణకు రావడం లేదని అంటున్నారు. కొన్ని శాఖల అధికారులు నెలలో ఒకటి రెండు రోజులు కూడా వచ్చిన దాఖలాలు లేవని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే ఆదోని జిల్లా అయితే.. జిల్లా కేంద్రం నుంచి ఏ గ్రామానికి వెళ్లాలన్నా గంటకు మించి సమయం పట్టదు. దీంతో పర్యవేక్షణ పెరిగి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పాలన అందుతుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రాతిపదికన అభివృద్ధి అజెండా చేపడితే ఆదోని ప్రాంతం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక, వాణిజ్య పరంగా రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోనికి మళ్లీ పూర్వవైభవం వచ్చే అవకాశం లేకపోలేదు.
- ఎమ్మిగనూరు జెర్సీ పశుక్షేత్రం పరిధిలో దాదాపు 1,500 ఎకరాలకు పైగా పశుసంవర్ధక శాఖకు చెందిన ప్రభుత్వ భూములు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ ప్రాంతం జిల్లా అయితే పారిశ్రామికంగా, జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుంది. ఒకే వేళ జిల్లా స్థాయి పరిపాలన కార్యాలయాలు ఏర్పాటుకు కూడా అనుకూలంగా ఉంటుంది.
- రాజకీయ అభివృద్ధి కూడా సాధ్యమే. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆదోని జిల్లా నుంచి ఒకరు మంత్రివర్గంలో ఉంటారు. ఐదు నియోజకవర్గాలే కావడంతో అభివృద్ధికి నిధుల సమస్య కొంతవరకు తీరుతుంది. అంతేకాదు భవిషత్తులో విశ్వవిద్యాలయం సహా కేంద్ర, రాష్ట్ర విద్యా సంస్థలు కూడా ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

అడిగింది జిల్లా.. ఇచ్చింది మండలం!



ఆదోని జిల్లా సహా ఆదోని నియోజకవర్గానికి ఆదోని, ఆదోని అర్బన్, పెద్దతుంబళం, పెద్దహరివాణం నాలుగు మండలాలుగా విభజించాలని ఇక్కడి ప్రజలు ప్రధానంగా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మంత్రివర్గ ఉప సంఘానికి వినతి ప్రతం ఇచ్చారు. నాలుగు మండలాల ఏర్పాటు ఆవశ్యకతపై పక్కా వివరాలు, అంకెలతో పాటు నివేదికలు ఇచ్చారు. పెద్దహరివాణం మండలం ఒక్కటే ఏర్పాటుకు మంత్రివర్గం నివేదిక ఇచ్చింది. ఇప్పటికైనా ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతితంగా సీఎం చంద్రబాబును ఒప్పించి ఆదోని జిల్లా సహా ఆదోని నియోజకవర్గం కనీసం మూడు మండలాలుగా విభజించేలా ప్రయత్నాలు చేయాలని పలువురు కోరుతున్నారు.

తూకాల్లో భారీ మోసం

- లీగల్ మెట్రాలజీ అధికారుల దాడుల్లో బట్టబయలు



తూకాల్లో తేడాలను గుర్తిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గడంతో పాటు ధరలు కూడా నామమాత్రం కావడంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. మరో వైపు వ్యాపారులు తక్కువ తూకాలతో రైతులను మోసగిస్తున్నారు. ఈ వ్యవహారంపై లీగల్ మెట్రాలజీ విభాగం అధికారులు విస్తృతంగా తనిఖీలు చేసి అక్రమాలను అరికట్టాలని కలెక్టర్ డా. సిరి ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళవారం లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎం. రాముడు, కర్నూలు ఇన్‌స్పెక్టర్ ఎస్ఎండీ గౌస్, వారి సిబ్బంది బుధవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ధాన్యం, మొక్కజొన్న, పత్తి వ్యాపారుల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నిడ్జూరులో మొక్కజొన్న కమిషన్ ఏజెంట్ రాజు, సీ. బెళగల్‌లో శ్రీలక్ష్మినరసింహ స్వామి ట్రేడర్స్, ఆస్పరి మండలంలో బినిగేరి గ్రామంలో మునెప్ప, పత్తి వ్యాపారి, అదే విధంగా ఆదోని మండలంలో సదాపురం గ్రామంలో పత్తి వ్యాపారి శరత్‌బాబు, ఎస్‌వీఎల్‌పీ జిన్నింగ్ ప్యాక్టరీ యజమానితో పాటు ఆదోని మండలంలో ఓంసాయిరాం కాటన్ మర్చంట్, అదే విధంగా ఆదోనిలోని ఈరన్న కాటన్ సాకార్ మిల్లులో పెద్ద ఎత్తున వ్యాపారులు రైతులు తెచ్చిన పత్తికి తక్కువ తూకాన్ని చూపి అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శ్రీరాములు తెలిపారు. వీరు పంట ఉత్పత్తులను తూకం వేసే యంత్రాలకు రీస్టాంపింగ్ గడువు వెరిఫికేషన్ దాటినవని గుర్తించి సెక్షన్ 8/20 ప్రకారం మూడు కేసులు నమోదు చేసి రూ.14వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రతి వ్యాపారి ఖచ్చితంగా తమ తూకం యంత్రాలను లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే పరీక్షించి ముద్ర వేయించుకోవాలని వ్యాపారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. అదే విధంగా రైతులు తాము అమ్మకానికి వెళ్లే సమయంలో తప్పుడు తూకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, లేకపోతే నష్టపోతారని అవగాహన కల్పించినట్లు శ్రీరాములు తెలిపారు.

క్రీడా పాఠశాలల ప్రవేశానికి ఎంపికలు

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : క్రీడా పాఠశాలలో ప్రవేశాలు పొందాలనుకునే గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సదవకాశం కల్పిస్తున్నట్లు శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్ చెప్పారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో గల గిరిజన గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, మినీగురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాలల నుంచి ధృవీకరణ పత్రంతో హాజరుకావలని అన్నారు. స్పోర్ట్స్ సెలక్షన్ బాలురకు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల పీటీజీ 27న ప్రకాశం జిల్లా ఎర్రగుండపాలెంలో, బాలికలు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పీటీజీ ఈనెల 28న మహానందిలో హాజరుకావాలని పేర్కొన్నారు.

ఐటీడీఏలో సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

శ్రీశైలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సివిల్ సర్వీసెస్ మరియు సివిల్ ప్రీలిమ్స్ మెయిన్స్ పరిక్షలలో రాణిచేందుకు తగిన శిక్షణను గిరిజన విద్యార్థులకు ఇచ్చేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు శ్రీశైలం ఐటీడీఏ అధికారులు వెల్లడించారు. ప్రధానంగా జిల్లావాసులైన ఎస్టీ విద్యార్థులు రెగ్యులర్ డిగ్రీ కలిగిఉండి, కుటుంబ వార్షిక ఆదాయం ఎనిమిది లక్షలకు మించకుండా ఉండాలని సూచించారు. డిసెంబరు 10వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని అన్నాం

పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్లు అందజేయండి

- ఎస్ఏవో చిన్నరాఘవులు

కల్లూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యుత్‌శాఖలో పెన్షనర్లు డిసెంబరు లోపు లైవ్ సర్టిఫికెట్లు అందజేయాలని సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్(ఎస్ఏవో) చిన్నరాఘవులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మొత్తం 1,408 మంది పెన్షనర్లు ఉన్నారని వివరించారు. ఆయా డివిజన్లు, కర్నూలు సర్కిల్ కార్యాల యంలో డ్రాయింగ్ ఆఫీసర్‌కు పాన్, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, నూతన ఫొటోలు అందజేయాలని ఆయన కోరారు.

దగాపడ్డ మొక్కజొన్న రైతు

- రైతుల నడ్డి విరుస్తున్న వ్యాపారులు
- మొక్కజొన్న ధర పతనం
- రోజు రోజుకూ తగ్గుతున్న ధర
- కొనుగోలు కేంద్రాలు లేక నష్టపోతున్నరైతులు



ధర లేక నష్టపోయామంటూ మొక్కజొన్నను చూపుతున్న రైతులు

చాగలమర్రి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర కరువైంది. రోజు రోజుకూ ధర తగ్గుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యాపారులు రోజుకో ధరను నిర్ణయిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు అడిగిన ధరకే రైతులు పంటలను విక్రయిస్తున్నారు. ఇటీవలి వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రంగు మారుతుందనే భయంతో వ్యాపారులు ఎంత ధరకు అడిగితే అంతకు రైతులు అమ్మేస్తున్నారు. వర్షాల వల్ల రైతులు మొక్కజొన్న పంటను ఆలస్యంగా కోస్తున్నారు. నెల రోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఇటీవల వాతావరణంలో మార్పు వచ్చి వెల్లడి ఇవ్వడంతో రైతులంతా ఒకేసారి మొక్కజొన్న కోతలు ముమ్మరం చేశారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు ఇష్టం వచ్చిన ధరకు అడుగుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది.

జిల్లా పరిధిలో ఇలా..

జిల్లాలో 28 మండలాల పరిధిలో 54,150 హెక్టార్లు మొక్కజొన్న సాధారణ సాగు కాగా 55,400 హెక్టార్లలో సాగు అయింది. ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిధిలో 9,334 హెక్టార్లు, బనగానపల్లె 7,766, నంద్యాల 1,202, డోన్ 1,735, నందికొట్కూరు 28,465, శ్రీశైలం 5,580, పాణ్యం, గడివేముల 1,340 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేశారు.

దళారులకే విక్రయిస్తున్న రైతులు

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2,400 ప్రకటించిన వ్యాపారులు మాత్రం రూ.1,700 నుంచి రూ.1,800 కొనుగోలు చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. 3 నెలల క్రితం రూ.1,900 నుంచి రూ.2,200 ధరతో వ్యాపారులు కొనుగోలు చేశారు. వర్షాలు కురవడంతో రోజు రోజుకూ ధర తగ్గిస్తూ వచ్చారు. ప్రస్తుతం రూ.1,500 నుంచి రూ.1,800 అడుగుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు రోజుకు ఒక ధరను నిర్ణయించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

తుఫాన్ హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

అకాల వర్షాలు, తుఫాన్‌ల కారణంగా ధాన్యం తడిసిపోకుండా కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. గత రెండు రోజుల నుంచి మేఘాలు కమ్ముకోవడంతో రైతులు ఆరబోసిన మొక్కజొన్నలు వర్షం వచ్చి ఎక్కడ తడిసిపోతాయోనని ఆందోళన చెందుతున్నారు. రైతులు ధాన్యం కొనుగోలు చేయాలంటూ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. వ్యాపారులు రోజు రోజుకూ ధర తగ్గిస్తుండటంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

ప్రకటనలకే పరిమితమైన కొనుగోలు కేంద్రాలు

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తుందో చెప్పడం లేదు. రైతుల నుంచి ధాన్యం కొంటామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆచరణలో అది కనిపించడం లేదు. జిల్లా జాయింట్ కలెక్టర్ మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కోసం తమ పేర్లను ఆర్‌కే కేంద్రాల్లో రిజిస్టర్ చేసుకోవాలని ప్రకటించి 10 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఆర్‌ఎస్‌కేలో పేర్లను రిజిస్టర్ చేయడం లేదు. ప్రభుత్వం నుంచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తమకు అనుమతి రాలేదని అధికారులు చెబుతున్నారు. రైతుల నుంచి వ్యాపారులు మొక్కజొన్నలు కొన్నాక ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



చాగలమర్రిలో మొక్కజొన్న ధాన్యం తూకం వేస్తున్న వ్యాపారులు



గిట్టుబాటు ధర కల్పించాలి



ఆరెకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలతో దిగుబడి తగ్గి నష్టపోయా. చేతికి వచ్చిన పంటకు గిట్టుబాటు కావడం లేదు. క్వింటం రూ.1,700 వ్యాపారులు అడుగుతున్నారు. ఈ ధరకు విక్రయిస్తే పెట్టుబడి కూడా చేతికి రాదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి.

-అబ్దుల్లా, రైతు, చాగలమర్రి

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలి. పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేక నష్టపోయాం. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి.

- ఉసేన్‌బాషా, రైతు, చాగలమర్రి



తుఫాన్ ప్రభావంతో ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుతున్న రైతులు

నెరవేరిన కల

5వ పేజీ తరువాయి


అయితే డోన్‌ను కర్నూలు జిల్లాలో కలపాలనే అంశంపై మాత్రం ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లాలో డోన్‌ను కలిపే యోచనలో ప్రభుత్వం లేదని స్పష్టమైంది.

కొత్త రెవెన్యూ డివిజన్‌పై నివేదిక



బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశాలపై ప్రభుత్వం నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. దీంతో సమగ్ర రిపోర్టును తయారు చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్(గెజిట్) స్పష్టత వస్తుంది. ఇదివరకే చాలాసార్లు ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి పలు అంశాలపై వివరించాం. ఏది ఏమైనా కొత్త రెవెన్యూ డివిజన్ రావడం శుభపరిణామం. - రాజకుమారి, కలెక్టర్, నంద్యాల జిల్లా

ప్రజలకు స్థానికంగానే సేవలు



కొత్త రెవెన్యూ డివిజన్ అంశంపై పలుమార్లు సీఎంను కలిసి విన్నవించాను. నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా రెవెన్యూ డివిజన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి కృషి చేశాను. భవిష్యత్‌లో నియోజకవర్గ ప్రజలకు మరింతగా సేవలందించేలా అన్ని విధాలుగా కృషి చేస్తాను. ఒక్కమాటలో చెప్పాలంటే.. కొత్త రెవెన్యూ డివిజన్ రావడంతో ఐదు మండలాల ప్రజలకు స్థానికంగానే ఎక్కువగా సమస్యలు పరిష్కారం కావడం.. స్థానికంగా సేవలందించేందుకు అవకాశం కలుగుతుంది.

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

దేవుని మాన్యంలో కమర్షియల్ కాంప్లెక్స్

- లక్ష్మీ జగన్నాథస్వామి భూమిలో అక్రమ నిర్మాణాలు
- మొద్దునిద్రలో దేవదాయశాఖ అధికారులు



దేవుని మాన్యంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం

కల్లూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, దేవదాయశాఖ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఖాళీ స్థలాలు, ప్రభుత్వ భూములు కనపడితే చాలు ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లతో వెంచర్లు వేసి పేద, మధ్యతరగతి ప్రజలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఏకంగా ప్రభుత్వ, దేవుని ఆస్తులకు శఠగోపం పెడుతున్నారు.

ఏమార్చి మాన్యం భూమి రిజిస్ట్రేషన్

ప్రభుత్వ, వక్ఫ్, దేవని మాన్యం భూముల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయరాదు. కుట్ర పూరితంగా కొందరు 2022లో కల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వే నెంబరు మార్చి (60-3)అక్రమంగా డాక్యుమెంట్ నెం:10213-2022న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. సమాచారం తెలుసుకున్న దేవదాయశాఖ అధికారులు జాతీయ రహదారి పక్కన అక్రమంగా చేస్తున్న నిర్మాణాలను నిలిపివేశారు. దేవుని మాన్యం భూమిగా నిర్ధారించుకుని స్వాధీనం చేసుకున్నారు.

లక్ష్మీ జగన్నాథ స్వామి మాన్యంలో..

కల్లూరు మండలం దూపాడు లక్ష్మీజగన్నాథస్వామికి సర్వే నెంబరు 60లో 6.65 ఎకరాల భూమి ఉంది. అందులో 42 సెంట్లు జాతీయ రహదారి విస్తరణలో పోయింది. అనంతరం రెవిన్యూ అధికా రులు దేవుని మాన్యం సబ్ డివిజన్ చేసి సర్వే నెంబరు 60-1లో ఖాతా నెంబరు 426లో 6.23 ఎకరాలు దేవస్థానం పేరున, సర్వే నెంబరు 60-2లో 42 సెంట్లు జాతీయ రహదారి పేరిట ఆన్‌లైన్ చేశారు.

గుట్టుచప్పుడు కాకుండా కమర్షియల్ కాంప్లెక్స్..

ఆక్రమణకు గురైన లక్ష్మీజగన్నాథస్వామి భూములను కాపాడ టంలో దేవదాయశాఖ అధికారులు వైఫల్యం చెందారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న విలువైన స్థలంలో గుట్టుచప్పుడు కాకుండా ఆక్రమణదారులు కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నా మొద్దునిద్రలో జోగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇసుక తరలించి బహిరంగంగా నిర్మాణం చేస్తున్నా అధికా రులు పట్టించుకున్న పాపానపోలేదు. ఆక్రమణదారులతో బేరం కుదుర్చు కుని ఆ దిశగా తొంగి చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవుని మాన్యం భూమిని కాపాడాలని కోరుతున్నారు.

ఆక్రమ నిర్మాణలు చేపడితే చర్యలు

గతంలో దేవుని మాన్యం భూముల్లో ఆక్రమణలు నిలిపి, స్వాధీన చేసుకున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఈఓ దినేష్‌ను పరిశీలనకు పంపి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుంటా. అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టపరమైన చర్యలుంటాయి. **-సుధాకర్‌రెడ్డి, దేవదాయశాఖ సహాయ కమిషనర్**

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరి డిబార్

కర్నూలు అర్బన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలలో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ డా.ఎస్. వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ(ఆర్‌యూ) పరిధిలోని 27 పరీక్షా కేంద్రాల్లో 7,342మంది దరఖాస్తు చేసుకోగా 6,824 మంది హాజరై పరీక్షలు రాశారని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నంద్యాల-1, ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో-1 విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు స్క్వాడ్ బృందాలు గుర్తించి డిబారు చేశారన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పని చేస్తున్న గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు లభించాయి. ఈ మేరకు 54 మంది గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ డా. సిరి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ బుధవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు వీరి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి, స్థానాలు కేటాయించనున్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- రూ. 10 లక్షల అప్పు



సోమేశ్వరరెడ్డి(ఫైల్)

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండలం ఎన్నెకండ్ల గ్రావానికి చెందిన సోమేశ్వరరెడ్డి(58) అనే రైతు అప్పుల బాధ తాళలేక మంగళవారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన సోమేశ్వరరెడ్డికి మూడు ఎకరాల భూమి ఉంది. ఐదారేళ్లుగా మరి కొంత భూమిని కౌలుకు తీసుకొని పత్తి, ఉల్లి, మిరప పంటలను సాగు చేస్తున్నాడు. అయితే వ్యవసాయం కలిసి రాక పంటలు అంతంత మాత్రమే పండా యి. సాగు ఖర్చు కూడా చేతికి రాలేదు. దాదాపు రూ. 10లక్షలు అప్పు అయింది. అప్పు ఇచ్చిన వాళ్లు చెల్లించాలని ఒత్తిడి చేశారు. దీంతో రైతు తన పొలాన్ని కౌలుకు ఇచ్చి రెండేళ్ల క్రితం తాను ఎన్నెకండ్ల గ్రామం వదలి కర్నూలుకు చేరుకున్నాడు. అక్కడ సోమేశ్వరరెడ్డి, భార్య రోశమ్మ కూరగాయల వ్యాపారం చేసుకొని జీవనం సాగించారు. అందులోను అప్పులే మిగిలాయి. దీంతో కర్నూలులో కూడా ఉండలేక నాలుగు నెలల క్రితం భార్య రోశమ్మ సొంతూరు పెండేకల్లు చేరుక న్నారు. అక్కడ కొన్ని రోజులు ఉన్నారు. నాలుగు రోజుల క్రితం సోమేశ్వ రరెడ్డి ఒక్కడే ఎన్నెకండ్లకు చేరుకున్నాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. పక్కింటి వారు తలుపులు తెరిచి చూడగా సోమేశ్వరరెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు



కేశన్న(ఫైల్)

ఎమ్మిగనూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎమ్మిగనూరు-ఆదోని 164 జాతీయ రహదారిలో నవోదయ విద్యాలయం సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోడబండ గ్రామానికి చెందిన వడ్డె కేశన్న(58) మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన రామకృష్ణ తీవ్రగాయాల పాలయ్యాడు. బోడబండ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కేశన్న, రామకృష్ణ మోటారు సైకిల్‌పై ఎమ్మిగనూరులో పని ముగించుకొని స్వగ్రామానికి బయల్దేరారు. నవోదయ సమీపంలో పరమాన్‌దొడ్డి అడ్డరోడ్డు దగ్గర ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి వెళ్తున్న కారు వేగంగా మోటార్ సైకిల్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో కేశన్న, రామకృష్ణ ఎగిరిపడ్డారు. దీంతో కేశన్న, రామకృష్ణలకు తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన కేశన్న చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదానికి కారుషణమైన కారు ఆదోనికి చెందిన బీజేపీ నాయకుడిదని తెలిసింది. రూరల్ పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడిని చూపుతున్న సీఐ మంజునాథ్, ఎస్‌ఐ రమేష్

కోసిగి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మామను గొంతు నులిమి హత్య చేసిన అల్లుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మంజునాథ్, ఎస్‌ఐ రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం కోసిగి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈ నెల 17వ తేదీన కోసిగి మండల పరిధిలోని దుద్ది గ్రామంలో మామ గోవిందయ్యను చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన అల్లుడు కొలిమి నరసింహులు మద్యం మత్తులో గొంతు నులిమి హత్య చేశారు. మృతుడి భార్య తిప్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నరసింహులును అరెస్టు చేశారు. మామ గోవిందయ్య అల్లుడు నరసింహులును తిట్టి చెంపపై కొట్టగా ఆవేశంతో ఊగిపోయి నరసింహులు హత్య చేశాడు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్‌ఐ ఈశ్వర్‌రావు, కానిస్టేబుల్స్ లక్ష్మినారాయణ, మునిస్వామి, బాలకృష్ణ ఉన్నారు.

విధుల నుంచి సిబ్బంది తొలగింపు

ఆదోని రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగలాపురం అంగన్‌వాడీ నెం.2లో విధులు నిర్వహిస్తున్న కార్యకర్త పుష్పావతి, సహాయకురాలు అయ్యమ్మను కలెక్టర్ సిరి ఉద్యోగాల నుంచి తొలగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 10వ తేదీ అంగన్‌వాడీ సెంటర్లలో మధ్యాహ్న భోజనం తిని 10 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో పూర్తి అస్వస్థతకు గురయ్యారు. వీరిలో వైశాలి, సుదర్శన్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. విచారణ చేపట్టి ఐసీడీఎస్ పీడీ విజయ నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. నాణ్యమైన భోజనం వడ్డించకపోవడం, అంగన్‌వాడీ సెంటర్ అపరిశుభ్రంగా ఉండడం, మెనూ ప్రకారం వండకపోవడంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యా రని కార్యకర్తను, సహాయకురాలిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆదోని సీడీపీఓ డిల్లీశ్వరి తెలిపారు.

చెస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలు

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా బాలికలు అండర్-19 విభాగంలో రెండో స్థానం సాధించి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు డా.సురేష్‌బాబు, డీవీఈఓ జి.లాలెప్ప, ఆర్‌ఐఓ శామ్యూల్ పాల్, డీఈఓ శంకర్ నాయక్, డీఐఈఓ ఉమ్మడి జిల్లాల ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ డీసీఓ డా.ఐ.శ్రీదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవేంద్ర ఈ సందర్భంగా బాలికలను అభినందించారు.

కేఎంసీ మైదానాన్ని కాపాడుకుంటాం

- ప్రిన్సిపాల్‌కు జూనియర్ డాక్టర్ల వినతి పత్రం



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న జూనియర్ డాక్టర్లు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ప్రధానమైన కర్నూలు మెడికల్ కాలేజీ గ్రౌండ్‌ను కాపాడుకుంటామని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మను కలిసి అసోసియేషన్ నాయకులు డా.రాఘవేంద్ర, డా.అశోక్ రెడ్డి, డా.జశ్వంత్ రెడ్డి, డా.నవ్య, డా.కావ్య నేతృత్వంలో 70 మంది వైద్య విద్యార్థులు వినతి పత్రం సమర్పించారు. వీరికి ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం మద్దతు ప్రకటించింది. గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు దళారులు అల్యూమ్ని ట్రస్టు పేరుతో కాలేజీ గ్రౌండ్‌లో మల్టీ యూటిలిటీ సెంటర్ అండ్ నాలెడ్జ్ సెంటర్ పేరుతో ప్రహరీ వద్ద భవన నిర్మాణానికి 2021లో అనుమతి తెచ్చుకోగా తాము వ్యతిరేకించామన్నారు. ఇప్పుడు మరలా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని దళారుల నుంచి కాపాడి న్యాయం చేయాలని ప్రిన్సిపాల్‌ను వారు కోరారు. ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు కాలేజీ గ్రౌండు కీలకమని, నాలెడ్జ్ సెంటర్ నిర్మాణంతో ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, వాకింగ్ ట్రాక్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. నాలెడ్జ్ సెంటర్‌కు తాము వ్యతిరేకం కాదని, కాలేజీ ఆవరణంలో ఎక్కడైనా కట్టుకోవచ్చునన్నారు. ఏపీజీడీఏ వైద్యుల సంఘం నాయకుడు డా.విజయశంకర్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి

- కేంద్ర మంత్రిని కలిసి మంత్రి టీజీ భరత్



కేంద్రమంత్రితో టీజీ భరత్

కర్నూలు అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పారిశ్రాభివృద్ధికి సహకరించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. మంగళవారం డిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ శ్రీ వైష్ణవ్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కుల పోటీ తత్వాన్ని పెంచడానికి ఓర్వకల్లు, శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి భరత్ తెలిపారు. కర్నూలు నుంచి విజయవాడకు నేరుగా రైలు సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు రోజు వారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించినట్లు తెలిపారు. ఇందుకు కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి, పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

పెద్దాసుపత్రి ఓపీ విభాగాల తనిఖీ



ఓపీ విభాగాన్ని తనిఖీ చేస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం ఉదయం పలు విభాగాల ఓపీలను హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ మెడిసిన్, ఆర్థో, సర్జరీ, ఈఎన్‌టీ, సైక్రియాట్రి, గైనిక్, పీడియాట్రిక్, సూపర్ స్పెషాలిటీని తనిఖీ చేశారు. ఈ-హాస్పిటల్ నమోదు, ఓపీ రికార్డులు, యుహెచ్‌ఐడీ నెంబర్ నమోదు తప్పనిసరిగా చేయాలని వైద్యులు, నర్సింగ్ సిబ్బందినిఆదేశించారు. ఓపీల్లో తప్పకుండా రోగికి సంబంధించిన మాడ్యుల్ వివరాలు నమోదు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

అత్యాచారాలు, హింసకు వ్యతిరేకంగా పోరాడుదాము

- ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల

కర్నూలు న్యూసిటీ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హింసకు వ్యతిరేకంగా పోరాడుదామని ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల పిలుపునిచ్చారు. మంగళవారం హింస వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐద్వా జిల్లా కమిటి అధ్వర్యం లో సుందరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు శ్యామల అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ మహిళలపై వయసుతో సంబధం లేకుండా దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. చీకటి పడితే చాలు చిన్నపిల్లల నుంచి ముసలి వారి దాకా మహిళలు బయట స్వతంత్ర్యంగా తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. భవిష్యత్తులో మహిళల రక్షణ కోసం, మహిళలపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలు, హింసకు వ్యతిరేకంగా ఐద్వా చేపట్టే కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కే.అరుణ, కోశాధికారి సుజాత, నగర కార్యదర్శి కుమారి, సభ్యులు సావిత్రి, వేణి, రాధమ్మ, ఉమా, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ పదవికి దరఖాస్తు చేసుకోండి

- ఏఐసీసీ పరిశీలకుడు హెచ్‌సీ యోగేష్



మాట్లాడుతున్న ఏఐసీసీ సభ్యుడు యోగేష్

కర్నూలు అర్బన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష(డీసీసీ) పదవికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ కేంద్ర కమిటీ పరిశీలకుడు హెచ్‌సీ యోగేష్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐసీసీ సభ్యుడు సాకే శంకర్‌తో కలిసి మాట్లాడారు. కొత్త డీసీసీని ఎన్నుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ నుం చి అవకాశం ఇచ్చిందని, పార్టీలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అసెంబ్లీ నియోజ కవర్గాలకు వెళ్లి నాయకులను కలుస్తామని తెలిపారు. ప్రతి ఒక్కకాంగ్రెస్ మెంబరు, గ్రామ, మండల, జిల్లాస్థాయి నాయకులను కలుస్తామని పెర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, చైర్మన్లు, మాజీ ప్రజాప్రతి నిధులను, అనుబంధ సంఘాల నాయకులకు సైతం అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి అధిష్టానానికి నివేదిక సమర్పిస్తామన్నారు.. 26న కోడుమూరు, గూడురు, 27న పత్తికొండ, ఆలూరు, 28న ఆదోని ఎమ్మిగనూరు, 29న మంత్రాలయం నియోజకవర్గాల్లో పర్యటిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ డీసీసీలు సుధాకర్‌బాబు, బాబురావు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగా మారిన కులుమాల కుంట నీరు

- ఆందోళనలో గ్రామస్థులు




నల్లగా మారిన కులుమాల కుంట నీరు.. రంగు మారిన నీటిని చూపుతున్న గ్రామస్థులు

గోనెగండ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కులుమాల గ్రామంలోని నీటి కుంటలోని నీరు మూడు రోజులుగా నల్లగా రంగు మారడంతో ఆ నీటి పట్ల గ్రామస్థులు, పశువుల యజమానులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివార్ల ఉన్న నీటి కుంటకు ఎల్లెల్సీ నుంచి నీటిని సరఫరా చేస్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నీరు నల్లగా మారడంతో పాటు దుర్గంధం వస్తుంది. పశువులు ఈ నీటిని తాగితే మృతి చెందే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైన గిట్టని వారు నీటిలో విషంకు సం బంధించిన మందులు కలిపారా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుంట పక్కనే గ్రామానికి తాగునీరు అందించే బోర్లు ఉన్నాయి.

గ్రామస్థులు గ్రామ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు నీటిని ల్యాబ్‌కు తీసుకువెళ్లి పరీక్షలు చేస్తున్నట్లు తెలిసింది. కుంటలో ఉన్న నీటిని మంచినీటిగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వలస కూలీ ఇంట్లో చోరీ

- నాలుగు తులాల బంగారు, 100 తులాల వెండి అపహరణ



దొంగలు ధ్వంసం చేసిన బీరువా

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బతుకు తెరువు కోసం వలసలు వెళ్లిన కూలీ ఇంట్లో చోరీ జరిగింది. కూతురు వివాహం కోసం దాచుకున్న సొమ్మును గుర్తు తెలియని దొంగలు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. గోనెగండ్లలోని లక్ష్మీపేట కాలనీకి చెందిన వడ్డే రంగన్న, నాగలక్ష్మి కూలీపనులు చేసుకుం టూ బతుకుదెరువుకోసం వలసలు వెళ్లి జీవనం సాగించేవారు. వీరి కూతూరు ఉషాకు వివాహం చేసేందుకు గాను గత నెల 21వ తేదీన నిశ్చితార్థం చేశారు. పెళ్లికి కావాల్సిన బంగారు, వెండి, కొంత డబ్బును జమ చేసుకొని ఇంట్లో దాచుకున్నారు. కుమార్తె పెళ్లి డబ్బులు కావాల్సి ఉండటంతో ఈనెల 4వ తేదీని ఇంటికి తాళం వేసి తిరుపతికి వలస వెళ్లారు. గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో దాచుకున్న నాలుగు తులాల బంగారు, 100 తులాల వెండిని దొంగలించారు. పెళ్లి దగ్గర పడుతుండటంతో రంగన్న కుటుంబసభ్యులు సోమవారం రాత్రి గోనెగండ్లకు చేరుకున్నారు. ఇంటి కి చేరుకోగానే ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం చూసి అవాక్కయ్యారు. అలాగే ఇంట్లోకి వెళ్లి చూడగా బీరును పగలగొట్టి అందులో దాచుకున్న బంగారు, వెండి దొంగలు దోచుకెళ్లినట్లు గుర్తించారు. బతుకుతెరువు కోసంవెళ్లి కుతూరు పెళ్లి కొసం దాచుకున్న సొమ్ము చోరీకి గురికావడం తో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు సి.క్యాంపు రైతుబజార్ బంద్

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సి.క్యాంపు రైతుబజారు బుధవారం బంద్ చేస్తున్నట్లు ఎస్టేట్ అధికారి కళ్యాణమ్మ, హార్టికల్చర్ అసిస్టెంట్ శివకుమార్ తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ రైతుబజార్‌ను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కూరగాయలు తీసుకు రావద్దన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మట్టి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న ఏవో రవిప్రకాష్

కోడుమూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మోడల్ విద్యార్థులకు మట్టి పరీక్షలపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. పీఎం శ్రీ లో భాగంగా నిర్వహించిన అవగాహన కర్నూలు సబ్‌డివిజన్ ఏడీఏ సాలురెడ్డి, మట్టి పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి హరిప్రియ, ఆత్మ బీటీఎం చక్రవర్తినాయక్, ఆసిఫ్‌బాషా హాజరయ్యారు. ఏవో రవిప్రకాష్ మట్టి పరీక్షలు, భూ ఆరోగ్య వంటి పరీక్షలపై స్కూల్, కాలేజీ విద్యార్థులకు వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుని, అధిక దిగుబడిని సాధించవచ్చని చెప్పారు.

ఐడీఏ కర్నూలు బ్రాంచ్‌కు అవార్డు


అవార్డు స్వీకరిస్తున్న రాయపు రామచంద్రారెడ్డి

కర్నూలు హస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాయలసీమ కర్నూలు బ్రాంచ్ బెస్ట్ సెక్రటరీ అవార్డును డా. రాయపు రామచంద్రారెడ్డి విజయనగరంలో నిర్వహించిన 44వ రాష్ట్ర దంత వైద్యుల సదస్సులో అందుకున్నారు. బెస్ట్ లోకల్ బ్రాంచ్ సీడీహెచ్ ఛైర్మన్ అవార్డును డా. నౌషాద్, ఉమెన్ డెంటల్ కౌన్సిల్ నుంచి డా.శ్వేత అవార్డును అందుకున్నారు. అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా డా. ఆర్. రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు.

ఘర్షణలకు పాల్పడవద్దు

సి.బెళగల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మనస్పర్థలు పెట్టుకుని ఘర్షణకు పాల్పడవద్దని ఎస్ఐ వేణుగోపాల్‌రాజు సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి 'పల్లెనిద్ర' నిర్వహించారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.

16 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

కర్నూలు క్రైం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 16 మంది వాహనదారులకు కోర్టు రూ.1.60లక్షలు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 16 మంది మద్యం బాబులపై కేసులు నమోదుచేసి కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించింది.

మహిళలు అవగాహన పెంచుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి


మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

కర్నూలు అర్బన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తమ హక్కుల పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బీ.లీలా వెంకట శేషాద్రి సూచించారు. మంగళవారం కేవీఆర్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ రూఖయ్య బేగం హాజరయ్యారు. సమాజంలో స్త్రీలు సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టే ప్రయత్నంలో ఐక్య రాజ్యసమితి ప్రతి సంవత్సరం నవంబరు 25న స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. లీగల్ సర్వీసెస్ ఆథారిటి మహిళలకు అండగా ఉంటుందని, న్యాయ సాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేస్తే ఉచిత న్యాయ సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మహిళా కమిషన్ మెంబర్ రూఖయ్య బేగం మాట్లాడుతూ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబరు 14490 కాల్ చేస్తే అధికారులు న్యాయ సహాయాన్ని అందిస్తారన్నారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సులోచన ఉచిత న్యాయ సేవలు, ఎలా పొందాలో వివరించారు ప్రిన్సిపాల్ డా. కేవీ వెంకటరెడ్డి, రంగారెడ్డి, డా.పద్మావతి పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం

ఓర్వకల్లు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని, అందుకే రైతన్నా మీకోసం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం గుట్టపాడు గ్రామంలో రైతులతో న మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సర్పంచ్ నర్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో నాగ అనసూయ, ఏవో మధుమతి, ఎస్ఐ సునీల్ కుమార్, టీడీపీ కన్వీనర్ బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, మాజీ కన్వీనర్ గోవిందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వెనుక బాగాన రూ.53 లక్షలతో ఎంఈవో నూతన కార్యాలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.


గుట్టపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రేపు జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న గురువారం జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పాత్రికేయులు మనోహర్, మీసాల రావ ు స్వామి, వలి, రంగా తెలిపారు. మంగళవారం జేసీ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. మంగళవారం ఛాంబర్‌లో కరపత్రాలను విడుదల చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో గురువారం ఉదయం నుంచి 9 గంటల నుంచి వైద్యపరీక్షలు చేస్తారన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న జేసీ

ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయండి

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పాణ్యం నియోజకవర్గం ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలని పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, అలాగే ఫామ్-6, 7, 8లకు సంబంధించిన నివేదికలను పూర్తి చేసి ఎన్నికల సంఘానికి పంపినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎలక్టర్ల మ్యాపింగ్‌లో పాణ్యం అర్బన్ వార్డులలో నమోదు శాతం తక్కువగా ఉన్నందున బీఎల్‌వోలు వెళ్లి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, పాణ్యం ఎలక్షన్ డిటీ అనురాధ, టీడీపీ నాగేశ్వరరెడ్డి,సీపీఎం రామకృష్ణ, బీజేపీ రామ్మోహన్ రెడ్డి, జనసేన బి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

గూడూరు నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ అధ్యక్షుడు సురేష్ అన్నారు. మంగళవారం పెంచికలపాడు గ్రామంలో రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కురువ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరాముడు, ఏవో దస్తగిరి రెడ్డి, ఎంపీటీసీ మద్దిలేటి, కర్ణం చిన్న గిడ్డయ్య ఉన్నారు.

కొనసాగుతున్న 'రైతన్నా మీ కోసం'

కోడుమూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో రైతన్నా మీకోసం' కార్యక్రమం కొనసాగుతోంది. ప్యాలకుర్తి, వర్కూరు, వెంకటగిరి గ్రామాల్లో ఏడీఏ సాలురెడ్డి, వ్యవసాయాధికారి రవిప్రకాష్ రైతులకు అవగాహన కల్పించారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం పంచసూత్రాలు అమలు చేస్తోందని, వ్యవసాయ, అనబంధ శాఖల పరిధిలో సంక్షేమ పథకాలు వివరించారు. డ్రిప్పు పరికరాల వినియోగం, పాడి ప్రయోజనాలు, ఉద్యానపంటలపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే, పెట్టుబడి తగ్గి, లాభం వస్తుందన్నారు. వ్యవసాయంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్‌లను వాడటాన్ని వివరించారు. లద్దగిరి, చిల్లబండ గ్రామాల్లో కూడా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, నాయకులు రాముడు, పట్టె మధు గడ్డమయ్య పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా సాగాలి

కోడుమూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. మంగళవారం ప్యాలకుర్తి గ్రామస్థులు కర్నూలులోని స్వగృహంలో సన్మానించారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీకి భారీ విజయం కోసం కార్యకర్తలు కష్టపడాలని చెప్పారు. కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ప్యాలకుర్తి నాయకులు చంద్రమౌళి, హనుమంతు యాదవ్, వెంకట్రామయ్యయాదవ్ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి పరామర్శ

కోడుమూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్యాలకుర్తి గ్రామ టీడీపీ నాయకుడు ఉగాది వెంకటేశ్వర్లు కారు ప్రమాదంలో గాయపడ్డాడు. మంగళవారం పార్టీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించారు. ప్రమాద ఘటనపై ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.

వన్ స్టాప్ సెంటర్ పరిశీలన

కర్నూలు హస్పిటల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళా కమిషన్ సభ్యురాలు రుఖియాబేగం మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో ఉన్న వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్‌ను సందర్శించి అక్కడ రోగులకు పలకరించారు. ఎస్పీ, మహిళా పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికా రులను కలిసి ఫోక్సో కేసులను గురించి తెలుసుకున్నారు. అనంతరం కర్నూలు ఐసీడీఎస్ అర్బన్ ఆఫీసులో సూపర్‌వైజర్లు, సీడీపీవోలతో పోషకాహారంపై సమీక్ష నిర్వహించారు. పీడీ విజయ, ఈవో రాజేశ్వరి, అడ్మిన్, మేరీ స్వర్ణలత పాల్గొన్నారు.


మెడికవర్ హస్పిటల్‌ను పరిశీలిస్తున్న మహిళా కమిషన్ సభ్యురాలు

సిటీ ప్లానర్‌పై విచారణ చేసి నివేదిక ఇవ్వండి

- కమిషనర్‌ను ఆదేశించిన ప్లానింగ్ డైరెక్టర్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్‌పై విచారణ చేసి, నివేదిక ఇవ్వాలని రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌ను ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి సిటీ ప్లానర్‌పై పురపాలక శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారన్నారు. కాగా ఇప్పటికే గత నెల 21 సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్ డిప్యూటేషన్‌ను రద్దు చేసి, డీసీపీ వెంకటమరణకు ఇన్‌చార్జి సీపీగా నియమించాలని మంత్రి నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో డీసీపిగా వెంకటరమణ కొనసాగుతున్నారు. అయితే ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదులో కర్నూలు-గుంటూరు రహదారి విస్తరణ టీడీఆర్ బాండ్ల పంపిణీలో సిటి ప్లానర్ తీవ్ర జాప్యం చేసినట్లు ఎమ్మెల్యే మంత్రికి లేఖరాసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మహిళా మార్ట్ డబ్బుకు అధికారులదే బాధ్యత

కర్నూలు న్యూసిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళా మార్ట్ డబ్బుకు అప్పటి పీడీ, అధికారులే బాధ్యత వహించాలని శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ పి.నిర్మల డిమాండ్ చేశారు. మెప్మా ఆర్పీ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేస్తున్న నిరవధిక నిరసన మంగళవారం ఆమె పాల్గొన్నారు. ఆర్పీలు, పొదుపు గ్రూపు సభ్యులకు బ్యాంకు లింకేజీ, లోన్ రికవరీ, ఆన్‌లైన్ మీటింగ్‌తోనే పని ఉంటుంని, అయితే మంత్రులు, ఎమ్మెల్యేలు, జన సమీకరణ పేరుతో పనులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్పీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్యామల, కే.అరుణమ్మ, ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు రుద్రమ్మ, కార్యదర్శి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ వేలం రూ. 5.16 లక్షలు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలోని గుత్తి పెట్రోలు బంకు వద్ద ఫ్లైఓవర్ కింద పార్కింగ్ రూ.5,16 లక్షలకు పోయింది. మంగళవారం నగర పాలక సమావేశ భవనంలో అధికారులు వేలం నిర్వహించగా 10 మంది పాటదారులు పాల్గొన్నారు. దీంతో పాటు 18 శాతం జీఎస్టీ, 2 శాతం స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాల ఎస్టీ, బీసీ, ఎస్సీ రెసిడెన్షియల్స్ స్కూల్స్ హాస్టళ్ల నాలుగో తరగతి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కండవల్లి చంద్రశేఖర్, సహాయ సలహాదారుడు ఆండ్రూస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గౌరవాధ్యక్షుడిగా దిబ్బలమ్మ, అధ్యక్షుడిగా శ్రీరాములు, ఉపా ధ్యక్షురాలిగా మల్లేశ్వరి, సోని బాయి, రంగన్న, రాజారావు, ప్రధాన కార్యదర్శిగా రుద్రగౌడు, కోశాధికారిగా మాధవ్, సభ్యులను ఎన్నుకున్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే దస్తగిరి


తిమ్మాపురం చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

గూడూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మంగళవారం గూడూరు మండల ం తిమ్మాపురం చెరువులో 'మీనోత్సవం'లో భాగంగా చెరువులో చేప పిల్లలను వదిలారు. జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు తెలుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిమ్మాపురం, మునగాల, బుడగలవాని చెరువు, మాధవస్వామి చెరువులలో మొత్తం 15 లక్షల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. చెరువుల్లో పూడిక తీత, చేపల విత్తనాలు, మత్స్యనౌకల రుణ సబ్సిడీలు, ఆధునిక పరికరాలు ఇస్తున్నామన్నారు. మత్స్యశాఖ డీడీ రంగనాథబాబు, ఏడీ సంధ్యారాణి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు తెలుగు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు సురేష్, రేమట సురేష్, సలాంబాషా, పౌలు, మునగాల రామచంద్రుడు, కుంటిచేయి మునగాల గోపాల్, తెలుగు యువత మండల అధ్యక్షుడు సుమన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా చెత్తను సేకరించాలి

- జడ్పీ సీఈవో నాసర రెడ్డి


మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నాసర రెడ్డి

కోడుమూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్త సేకరణను పకడ్బందీగా నిర్వహించాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి ఆదేశించారు. మంగళవారం గోరంట్ల గ్రామంలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. తడి, పొడి చెత్త వేరు చేసేవిషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సీఆర్పీకి సూచించారు. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, హరిత రాయబారులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని ఆదేశించారు. ఎంపీడీవో రాముడు, పంచాయితీ కార్యదర్శి సుంకన్న పాల్గొన్నారు.

గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి

సి.బెళగల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గృహాలను నిర్మించుకోదలచిన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ పీడీ చిరంజీవి సూచించారు. మంగళవారం మండలంలోని పోలకల్, బెళగల్ గ్రామాల్లో గృహాలను పరిశీలించారు. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. ఏఈ సుమన్, వర్క్ ఇన్స్‌పెక్టర్లు ఎంపీడీవో రాణెమ్మ ఉన్నారు


లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ

ఆర్డీవో కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం

కర్నూలు రూరల్ నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల సమస్యలను పరిష్కరించకపోతే కర్నూలు ఆర్డీవో కార్యలయాన్ని దిగ్బంధిస్తామని సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు జి.రామకృష్ణ, మండల కార్యదర్శి హుస్సేనయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సమస్యలను కర్నూలు రూరల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా చేశారు. రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ పూర్తి చేసి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మించి, శ్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. ఇళ్లులేని పేదలకు 3 సెంట్ల చొప్పున స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు సాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వెంకటరమేష్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. బాలపీరా, శ్రీరాములు, ఆంజనేయులు, నరసింహులు, అబ్దుల్లా, హరికిషన్‌రెడ్డి, ప్రకాష్‌రాము, విశ్వనాథ్ పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

50 మందికి ఉద్యోగాలు

కోడుమూరు రూరల్, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 50 మందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రిన్సిపాల్ షేక్షావలి అన్నారు. పది కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 132 మంది నిరుద్యోగులు హాజరయ్యారని తెలిపారు. ఏపీఎస్‌డీసీ ప్రతినిధులు సాయితేజ, హరిబాబు పాల్గొన్నారు.

మహిళా వివక్ష లేని సమాజానికి కృషి


ర్యాలీలో పాల్గొన్న డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి

కల్లూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళా వివక్షలేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ వైపి.రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో నయా చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు ర్యాలీలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత ప్రధాని నయా చేతన్ 4.0 వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిం చారని, మహిళలు పనిచేసే చోట వివక్షకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారన్నారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం ఉద్దేశించిన ఈకార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. ఎంపీడీవో జి.నాగేషాచలరెడ్డి, ఏపీఎం పుష్పావతి, ఉలిందకొండ సింగిల్‌విండో ఛైర్మన్ ఈవీ.రమణ, వెలుగు సిసిలు, బుక్‌కీపర్లు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు కృషి

- మెప్మా పీడీ శ్రీనివాసులు


మాట్లాడుతున్న మెప్మా పీడీ శ్రీనివాసులు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): టిడ్కో గృహాల లబ్ధిదారులకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలతో రుణాలు ఇప్పించుదుకు కృషి చేస్తున్నట్లు మెప్మా పీడీ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నగర పాలక సమావేశ భవనంలో సీఓలు, ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. టిడ్కో గృహాల పనులు పూర్తవగానే లబ్ధిదారులకు వాటిని అప్పగిస్తామన్నారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులు టిడ్కో గృహాల లబ్ధిదారులకు బుధవారం సమావేశం అవుతారని లబ్ధిదారులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని వివరించారు. టిడ్కో అధికారి పెంచలయ్య, మెప్మా సీఎంఎం భాస్కర్‌రెడ్డి, సీవోలు భారతి, సుధాకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రామదాస్ భట్ శత జయంతి

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బుధవారపేట కేశవ మెమోరియల్ పాఠశాల వ్యవస్థాపకుడు ఐ.రామదాస్ భట్ శతజయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథి శ్యామ్‌జీ మాట్లాడుతూ వ్యవస్థాపకులైన రామదాస్ భట్‌తో తమకున్న అనుభవాలను పంచుకున్నారు. విజయానంద్, రఘురామయ్య, కిష్టన్న, కల్కూర చంద్రశేఖర్, రమణ, జంపాల పార్వతమ్మ, సందడి మహేష్ పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

ఆదోని

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి

ఆలూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. మంగళవారం సాయంత్రం మొలగవల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.14 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును టీడీపీ ఇన్‌చార్జి ప్రారంభించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి దేశానికే చంద్రబాబునాయుడు ఆదర్శంగా నిలిచాడన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కటారుకొండ శ్రీనివాసులు, సర్పంచ్ మోహన్‌రాజ్, ఎంపీటీసీ సునంద పటేల్ యాదవ్, పాల్గొన్నారు.

డీఈవో ఆకస్మిక తనిఖీ

క్రిష్ణగిరి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రిష్ణగిరి ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, ఎమ్మార్సీ కేంద్రం, ఎరుకలచెరువు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్‌పాల్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఎంఈవో-1 సునంద హాజరు నమోదుచేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇంగ్లీషు, ఇంగ్లీషు వ్యాకరణాంశాలు, ఫిజికల్‌సైన్సు బోధించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు.

రూపురేఖలు మారనున్న అతిథి గృహం

ఆలూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆలూరు పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహానికి మహర్దశ కలిగింది. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో నిర్మించిన రెండు గదులు ఉన్న గెస్ట్‌హౌస్ శిథిలావస్థకు చేరడంతో రూ.3.50 కోట్లతో ఆధునిక వసతులతో ప్రత్యేక ఎ.సీ.గదులు, మీటింగ్ హాల్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులు చివరి దశకు చేరుకుంది. త్వరలోనే నూతన గెస్ట్ హౌస్‌ను ఆరంభిస్తామని అధికారులు తెలిపారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి చరణ్ దేవ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం చరణ్ దేవ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రవి మాట్లాడుతూ ఇటీవల స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, మహేశ్వరి, శ్రీనివాసులు, శ్రీరాములు, చక్రపాణి, బ్రహ్మానందరెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీటీఏ జిల్లా జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి కోరారు. మంగళవారం కర్నూలులో డీఈవో శామ్యూల్ పాల్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. గత ఏడాది 100 డేస్ ప్రోగ్రాం అమలులో భాగంగా సెలవు రోజుల్లో పని చేసిన కాలంలో సీసీఎల్ ఇస్తామని చెప్పిన అధికారులు ఆ ఊసే లేదన్నారు. ఈ ఏడాది అప్పుడే 100 డేస్ యాక్షన్ ప్లాన్ విడుదల చేసి అమలు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మే నెలలో జరిగిన పదో తరగతి పరీక్షలకు సంబంధించిన నిర్మాణం కోసం సీఎస్, డీవో, వచ్చే టీఏ నిధులు విడుదల చేయాలని కోరామన్నారు.

గందరగోళంగా సర్వసభ్య సమావేశం



వాగ్వాదానికి దిగిన ఎంపీపీ రామాంజినమ్మ, సభ్యులు

తుగ్గలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం అన్యాయమని, బిల్లులు చెల్లిస్తేనే సర్వసభ్య సమావేశంలో పాల్గొంటామని ఎంపీపీ రామాంజనమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవో విశ్వమోహన్‌తో వాగ్వివాదానికి దిగి సభలో కింద కూర్చుని బైఠాయించి ధర్నా చేశారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తాము చేసిన పనులకు అన్ని రికార్డులు ఉన్నా అప్‌లోడ్, ఎందుకు చేయడం లేదని అని ఎంపీడీవోను ప్రశ్నించారు. జిల్లా అధికారులతో మాట్లాడి చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న బిల్లులు అప్‌లోడు చేస్తామని ఎంపీడీవో హామీ ఇవ్వడంతో సర్వసభ్య సమావేశం ప్రారంభించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, మండల కోఆప్షన్ చాంద్‌బాషా, వ్యవసాయాధికారి సురేష్ యాదవ్, ఏపీవో హేమసుందర్, విద్యుత్ ఏఈ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

తుగ్గలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నూతనంగా సచివాలయం నిర్మాణానికి రూ.లక్షలు విలువ చేసిన స్థలాన్ని అందించిన తనకు ఆహ్వానం అందించని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణపై చర్యలు తీసుకోవాలని స్థలదాత రవిశర్మ ఎంపీడీవో విశ్వమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ అధికారులు అడుగ్గా రూ.లక్షలు విలువ చేసే స్థలాన్ని సచివాలయ నిర్మాణానికి ఇచ్చామని రెండు రోజుల క్రితం కార్యాలయం ప్రారంభించారని సదరు కార్యక్రమానికి స్థల దాతలను పిలవకపోవడం అన్యాయం అని వాపోయారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకండి

మద్దికెర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ అన్నారు. మంగళవారం మద్దికెర గ్రామంలోని పలు వీధుల్లో సర్పంచ్ బండారు సుహాసిని ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తడి, పొడి చెత్త వేరు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులు మీ ఇళ్ల వద్దకు వస్తారనీ, అప్పుడే చెత్త వేయాలని అన్నారు. స్నానపుగదుల నీరును బయటకు వదలవద్దన్నారు. పంచాయతీ స్థలాలను కూడా ఆక్రమించవద్దని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మురుగు కాలువల్లో రాళ్ల అడ్డు వేయవద్దని అలా వేస్తే చర్యలు తప్పవన్నారు. పంచాయతీ మేస్త్రీ లక్ష్మన్నపాల్గొన్నారు.

'ఆదోని జిల్లా'
ఆకాంక్షను సీఎం దృష్టికి తీసుకెళ్తాం



మంత్రి లోకేశ్‌తో మాట్లాడుతున్న గుడిసె కృష్ణమ్మ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు

- **లోకేశ్‌ను కలిసి విన్నవించిన గుడిసె కృష్ణమ్మ**
- **దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు**

ఆదోని, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆదోని ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్‌ను కలిసినట్లు టీడీపీ సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని, పరిపాలన సౌలభ్యం కోసం 3 మండలాలుగా విభజించాలని లోకేశ్‌ను కోరినట్లు తెలిపారు. ఆదోని జిల్లాగా ఏర్పడేందుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, ఇది ప్రజల చిరకాల ఆకాంక్ష అని గుడిసె కృష్ణమ్మ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా ఆదోనిని విస్మరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పునరాలోచన చేసి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు

● ఆదోనిని జిల్లాగా ప్రకటించాలనే ఈ ప్రాంత ప్రజల బలమైన ఆకాంక్షను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి కచ్చితంగా తీసుకెళ్తానని ఎమ్మెల్సీ బీటీ నాయుడు హామీ ఇచ్చారు. ఆదోనిని జిల్లా చేయాలని కోరుతూ పట్టణంలో భీమా సర్కిల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు సందర్శించి దీక్షకు మద్దతు తెలిపారు. రెండో ముంబైగా పేరుగాంచిన ఆదోని ప్రాంతం అభివృద్ధి చెందాలంటే జిల్లాగా ఏర్పడడం అత్యవసరమని పేర్కొన్నారు. ఆదోనితోపాటు ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని ఆయన అన్నారు. పల్లెపాడు రామిరెడ్డి, కోసిగి ముత్తురెడ్డి, ఆదినారాయణరెడ్డి, న్యాయవాది లీలావతి, శంకరప్ప పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పడిపూజ కార్యక్రమం

పత్తికొండ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి శరణుఘోషలతో పత్తికొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మార్మోగింది. మంగళవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అరటి బోదెలతో ఏర్పాటుచేసిన మండపంలో కొలువుదీరిన అయ్యప్పస్వామికి పండితులు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మాలధారులు అయ్యప్ప భజన గీతాలతో అలరించారు. మధ్యాహ్నం, రాత్రి జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో మాలధారులకు అన్నదానం, అల్పాహారం ఏర్పాటుచేశారు. నిత్యం నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కనిపించే క్యాంపు కార్యాలయం పడిపూజ కార్యక్రమం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో బంగారు పతకం

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్ద హరివాణం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందని 9వ తరగతి విద్యార్థి బారిక. మల్లికార్జున ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో బంగారు పతకం సాధించారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ రామన్న ఉపాధ్యాయులు అభినందించారు. ఛత్తీస్‌ఘడ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ తరపున ఆడుతారన్నారు. రూ. 3 వేలు నగదు బహుమతిని అందజేశారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీసీఎంఎస్ డాక్టర్ జఫ్రుల్లా

పత్తికొండ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీసీఎంఎస్ డాక్టర్ జఫ్రుల్లా వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన, డాక్టర్ హారిక, ఫార్మాసిస్ట్ కాశీం, స్టాఫ్ నర్సులు రమాదేవి, దేవయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి ఉత్సవాలు

మద్దికెర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మద్దికెర మద్దమ్మ కుంట సమీపాన వెలసిన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో షష్ఠి ఉత్సవాల్లో భాగంగా సుబ్రహ్మణ్యస్వామికి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం దేవాలయంలో మూలవిరాట్ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్ యాదవ్, సభ్యులు చొక్కా సునీల్ కుమార్, జయరామిరెడ్డి, ఆకుల రాము, తదితరులు ఉన్నారు.

రమణీయం
చెన్నకేశవస్వామి రథోత్సవం



జనసందోహం మధ్య ముందుకు కదులుతున్న రథం

ఆలూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో వెలిసిన చెన్నకేశవస్వామి వారి రథోత్సవం భక్తిశ్రద్ధలతో మంగళవారం రాత్రి 7 గంటలకు రమణీయంగా జరిగింది. ఉదయం స్వామివారికిగంగిపూజ, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు అర్చకులు చేశారు. చెన్నకేశవస్వామివారికి ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, ఎమ్మెల్యే విరుపాక్షి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు వేర్వేరుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా పంచమాంకములు పౌరాణిక నాటకం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐలు మన్మథవిజయ్, మారుతి, దిలీప్‌కుమార్, సతీష్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొలగవల్లి లక్ష్మీరెడ్డి, సర్పంచ్ మోహన్‌రాజ్, టీడీపీ జిల్లా కార్యదర్శి కటారుకొండ శ్రీనివాసులు, ఆలూరు రహమాన్, సొసైటీ చైర్మన్ ఈరన్న, ప్రకాష్, మాణిక్యరెడ్డి, ఎంపీటీసీ సునందపటేల్, అశోక్‌యాదవ్, బెలగంటి హనుమప్ప, ప్రవీణ్‌కుమార్, ఆంజనేయ, మాజీ సర్పంచ్ రంగస్వామి, వెంకటేశ్వర్లు, కమ్మ రామాంజినేయులు, మోకా మల్లయ్య, ఆంజనేయ, మాల నరసింహులు, కురువ రామాంజినేయులు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న టీడీపీ నాయకులు అంజనేయ, బంగారు సుమన్‌యాదవ్

● క్రీడలతోనే మానసికోల్లాసం ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకులు గొనెగండ్ల అంజనయ్య, బంగారు సుమన్‌యాదవ్, బంగారు రామకృష్ణయాదవ్ అన్నారు. మొలగవల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి రథోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మొలగవల్లి-గుంతకల్లు జట్ల మధ్య పోటీ నెలకొంది. చివరకు గుంతకల్లు జట్టు 20 పరుగులపై మొలగవల్లి జట్టు విజయం సాధించింది. మొదటి బహుమతిగా నిలిచిన మొలగవల్లి జట్టుకు గొనెగొండ్ల ఆంజనేయ, బంగారు సుమన్, బంగారు రామకృష్ణలు రూ.40 వేలు అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన గుంతకల్లు జట్టుకు గోవా ప్రకాష్ బ్రదర్స్ రూ.30 వేలు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అశోక్‌యాదవ్, ఎంపీటీసీ బంగారు పటేల్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గోపాల్, జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందిస్తాం

- **ఎంపీ బస్తిపాటి నాగరాజు**



కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

ఆలూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చూస్తుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. మంగళవారం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ.1.78 కోట్లతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో మహిళా వైద్యులతో పాటు జనరల్ సర్జన్ లేకపోవడం వల్ల ఆదోని, బళ్లారి ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రజల వినతి మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వైద్యుల నియామకం కోసం చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేష్, జిల్లా కమ్యూనిటీ హెల్త్ అధికారి జఫరుల్లా, ఎంపీడీఓ మద్దిలేటిస్వామి, స్థానిక వైద్యులు వాహిద్, రామకృష్ణ, గీతవాణి, శ్రీకాంత్, మమతప్రియ, అనీషా, శేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి ఆవరణలో సీసీ రోడ్డు వేయించాలి

ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మించాలని సామాజిక కార్యకర్త అనిల్‌చౌదరి ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతిని కలిసి వినతి పత్రం అందించారు. వర్షం వస్తే ఆసుపత్రి మొత్తం బురదమయంగా మారుతుందని, దీంతో రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. స్పందించిన ఎంపీ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

నూతన పద్ధతులతో వ్యవసాయం లాభసాటి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు

దేవనకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సూచిస్తున్న నూతన పద్ధతులతో వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ఏవో ఉషారాణి అన్నారు. మండలంలోని తెర్నేకల్, ఐరన్‌బండ గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏవో పాల్గొన్నారు. రైతాంగం వృద్ధి చెంది మెరుగైన పద్ధతుల ద్వారా వ్యవసాయంలో పెట్టుబడి తక్కువ, దిగుబడి అధికంగా ఉండేలా టెక్నాలజీతో పంటలను సాగు చేసే దిశగా సాగుతుందన్నారు. రైతులకు సబ్సిడీ డ్రిప్, గోకులం షెడ్లు, ప్యాక్‌హౌస్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను ప్రవేశపెట్టిందని కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు.

మద్దికెర: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తహసీల్దార్ గూండాల్ నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు రాజన్న యాదవ్, మండల టీడీపీ కన్వీనర్ ఎన్. లక్ష్మీనారాయణ అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి రవి, టీడీపీ నాయకులు రాము యాదవ్, గొడుగు సతీష్ కుమార్, గడ్డం రామాంజులు, గుడి ఎల్లప్ప పాల్గొన్నారు.

తుగ్గలి: రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేయడం వల్ల రైతులు అభివృద్ధి చెందుతారనీ మండల వ్యవసాయాధికారి సురేష్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని ముక్కెళ్లలో ఇది రైతు ప్రభుత్వం మీకోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ సుజాత, రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

బాలాంజనేయస్వామి విగ్రహం విరాళం

వెల్దుర్తి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి బాల ఆంజనేయస్వామి దేవాలయానికి ఉత్సవమూర్తి బాల ఆంజనేయస్వామి విగ్రహాన్ని చిరంజీవి విరాళం అందజేశారు. బాల ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ, అభిషేకం, హోమం, పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తిని పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. మాజీ ఎంపీపీ దశరథరామిరెడ్డి, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ల నియామకం

ఆలూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆలూరు నియోజకవర్గంలోని ఆరు సహకార ప్రాథమిక సొసైటీలకు చైర్మన్‌లతో పాటు డైరెక్టర్‌లను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. జాబితాలో ఆలూరు సొసైటీకి మొలగవల్లికి చెందిన బోయిని కురువ ఈరన్న, డైరెక్టర్‌లుగా పింజరి షేక్షావలి, సునంద, హొళగుంద సొసైటీ చైర్మన్గా హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్‌లుగా దుర్గప్ప, నరసింహప్రసాద్, ఆస్పరి సొసైటీ చైర్మన్‌గా మాజీ ఎంపీపీ రత్నమ్మ, డైరెక్టర్‌లుగా మల్లికార్జున, సంజన్న, హాలహర్వి మండలం చింతకుంట సొసైటీ చైర్మన్‌గా గూళ్యం కురువ ప్రకాష్, డైరెక్టర్‌లుగా ఉచ్చీరప్ప, నగోటి ప్రసాద్, చిప్పగిరి మండలం బెల్డోణకు కొండ బోయ రామంజిని, డైరెక్టర్‌లుగా దస్తగిరిస్వామి, కృష్ణవేణి, రామదుర్గం సొసైటీ చైర్మన్‌గా మండిగిరి లకి&కాంత్, డైరెక్టర్‌లుగా కురుబ పరమేష్, యోనుమల మసాలప్పలు నియామకమయ్యారు. అయితే దేవనకొండ సొసైటీకి మాత్రం అనివార్య కారణాల వల్ల చైర్మన్ నియామకం నిలిచిపోయింది. పార్టీలో వాడుచేసిన సేవలను గుర్తించి సామాజిక సమీకరణలను పరిగణలోకి తీసుకుని కూటమి పార్టీల నాయకులకు కూడా అవకాశం కల్పించినట్లు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి తెలిపారు. నూతనంగా నియాకమైన సొసైటీ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, శివప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

క్వింటా పత్తికి రూ.12 వేలు చెల్లించాలి

పత్తికొండ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగుచేసిన పత్తిని క్వింటా రూ.12 వేలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవికి రైతులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కారన్న, కారుమంచి, నెట్టికంటయ్య, రంగన్న, ఉపేంద్ర, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంకన్న



సుంకన్నను అభినందిస్తున్న నాయకులు

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : ఆదోని డివిజన్‌కు చెందిన ఎంసీ సుంకన్నను ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక పట్ల ఎస్టీయూ రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ మహాదేవ, జిల్లా నాయకుడు గోపాల్, పట్టణ నాయకులు లక్ష్మన్న, రామకృష్ణ, షేక్షావలి, కౌతాలం మండల అధ్యక్షుడు ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సుంకన్నను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానన్నారు.

నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోండి

దేవనకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు ఈ నెల 30లోగానిర్మాణాలు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో జ్యోతి తెలిపారు. లబ్ధిదారుని ఆధార్, రేషన్, ఇంటి పట్టా లేదా పొజిషన్ సర్టిఫికెట్, బ్యాంకు ఖాత నెంబరు సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు ఇవ్వాలన్నారు. ఈ నెల 30 తరువాత మరో నాలుగేళ్ల వరకు ప్రభుత్వం గృహాలు మంజూరు కావన్నారు. పీఎంఏవై 2.0 కింద అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇళ్లు మంజూరవుతాయన్నారు.

గుండెపోటుతో ప్రైవేట్ టీచర్ మృతి

పత్తికొండ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన మాల హరిదాస్(65) గ్రామంలోనే ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. వయస్సు రీత్యా అనారోగ్య సమస్యల వల్ల హోమియోపతి మందుల కోసం ఆసుపత్రికి వచ్చిన సమయంలో గుండె పోటు రావడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామమైన హోసూరుకు తరలించారు. మృతుడికి భార్య జయమ్మ, కుమార్తె ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మద్దికెర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికీ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మేధాశక్తిని కూడా పెంచుతుందని సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నిర్వాహకులు ఎస్.విజయ్ ప్రసాద్ యాదవ్, ఆపద్బంధవ సేవా సమితి అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా ఖో-ఖో పోటీలు, చెస్ పోటీలను నిర్వహించారు. క్రీడాకారులు భాస్కర్, రఘు తదితరులు ఉన్నారు.

ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు

- కంపు కొడుతున్న కూరగాయల తారకరామ మార్కెట్
- అపరిశుభ్రత నడుమే క్రయ విక్రయాలు
- నిరుపయోగంగా వాటర్ ట్యాంక్
- పట్టించుకోని అధికారులు, కాంట్రాక్టర్


మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్త చెదారం

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తారకరామ కూరగాయల మార్కెట్ అపరిశుభ్రతతో కంపు కొడుతోంది. మార్కెట్‌ను శుభ్రంగా ఉంచాల్సిన అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు. కూరగాయల వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ


మార్కెట్‌లో సంచరిస్తున్న పశువులు

పడేస్తున్నారు. దీంతో మార్కెట్ అంతా భరించలేని దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్లో డ్రైనేజీ సిస్టమ్ లేకపోవడంతో వర్షం నీరు నిలిచిపోతున్నాయి. మార్కెట్ నుంచి మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్నా పట్టించుకోవడం లేదు. వాటర్ ట్యాంక్ ఉన్న అది నిరుపయోగంగా ఉంది. మార్కెట్‌లో కొంచెం లోపలికి వెళ్ళామంటే ముక్కు మూసుకోకుండా బయటికి రాని పరిస్థితి. డ్రైనేజీ సిస్టమ్ లేనందు వలన మురుగు నీరు పేరుకొని దుర్గంధం వెదజల్లుతోంది. మార్కెట్‌లో మూగజీవాలు తిరుగుతూ కూరగాయలు తినడానికి చేసే ప్రయత్నంలో షాపు ఓనర్లు, కొనుగోలుదారులు వాటి దాడిలో గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా అధికారులు మార్కెట్ అభివృద్ధిపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్గంధం వెదజల్లుతోంది



మార్కెట్‌లో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతుంది. వర్షపు నీరు పోవడానికి డ్రైనేజీలు లేవు. చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. వర్షపు నీరు అంత ఒక చోట నిలిచి మురుగు నీరు దుర్వాసన వస్తుంది. వచ్చి పోయేవారికి ఇబ్బందికరంగా ఉంది.

● లక్ష్మి, కూరగాయల వ్యాపారి, ఎమ్మిగనూరు

పశువుల తాకిడి ఎక్కువ



కూరగాయల షాపులపై వీధి పశువుల దాడి తీవ్రమైంది. ఇక్కడే తిరుగుతూ కూరగాయలు తినడానికి వచ్చి షాపు యజమానులపైన, కొనుగోలుదారులపైన దాడి చేస్తున్నాయి. ఇలా దాడి చేసినప్పుడు కొంత మంది చేతులు, కాళ్లు విరిగిన సందర్భాలున్నాయి.

● నాగ, కూరగాయల వ్యాపారి, ఎమ్మిగనూరు

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి


మాట్లాడుతున్న గనిరాజు

ఎమ్మిగనూరు టౌన్/ రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు గనిరాజు, సిపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. కలుగొట్ల గ్రామంలో పార్టీ జిల్లా నాయకుడు సత్యన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా నాగరాజు పార్టీ జెండాను అవిష్కరించారు. అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. వారు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడా కార్పొరెట్ కంపెనీలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రఫీ, ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు బాలరాజు, సోమశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని వివిధ అభివృద్ధి పనుల ఆమోదం కోసం ఈనెల 26న కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులపై చర్చ జరుగుతుందన్నారు. సంబంధిత అధికా రులు, వార్డు కౌన్సిలర్లు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

29న మండల సర్వసభ్య.

మంత్రాలయం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29న శనివారం ఎంపీపీ గిరిజమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మూడు నెలలు క్రితం ప్రతిపాదించిన పనులు, పురోగతి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చ జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలంలోని అన్ని శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పని సరిగ్గా హాజరు కావాలని కోరారు.

ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

ఎమ్మిగనూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న నిరుపేదలు ఇంటి స్థలాలు, గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ డీఈ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీలోపు నిరుపేదలు ఆన్‌లైన్‌లో ఇంటి స్థలాలు, గృహాలకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకొని ఇంటి స్థలాలు, గృహాలను పొందాలని ఆయన కోరారు.

రాఘవరాయడికి పుష్పలంకరణ

మంత్రాలయం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి విశేష పుష్పలంకరణ చేశారు. మంగళవారం పంచమి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగుళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో చూడ ముచ్చటగా అలంకరించారు. ఇది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. పీఠాధిపతి హస్తోదకం చేసి మహా మంగళహారతులు ఇచ్చారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో పొలంలో విద్యుదాఘాతానికి గురై చికిత్స పొందుతున్న రైతు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. గంజహళ్లి గ్రామానికి చెందిన బోయ బస్సప్ప(45)కు నాలు గెకరాలు భూమి ఉంది. భార్య అంపమ్మ, ఇద్దరు కుమారులున్నారు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. రెండెకరాల్లో పత్తి, మరో రెండెకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. మొక్కజొన్న పంటకు నీరు కట్టేందుకు ఈనెల 2వ తేది ఉదయం పొలానికి వెళ్లాడు. అక్కడ విద్యుత్ స్తంభం దగ్గర విద్యుత్ వైర్ కింద పడి ఉండటాన్ని గమనించాడు. ప్రస్తుతం కరెంట్ లేదని తలచి విద్యుత్ స్తంభమెక్కి వైర్‌ను సరిచేందుకు పట్టుకున్నాడు. బస్సప్పకు విద్యుదాఘాతానికి గురై స్తంభం పైనుంచి కిందపడ్డాడు. రెండు చేతులు, కాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుని భార్య అంపమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

పెద్దకడబూరు , నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను తీర్చాలని కాలనీవాసులు బొజ్జప్ప, శాంతిరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో ప్రభావతిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని మారెమ్మవ్వ దేవాలయం వెనుక ఉన్న కాలనీలో 45రోజులుగా కాలనీ వాసులు తాగునీరు అందడం లేదన్నారు. కాలనీవాసులు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీ కాలనీవైపు తాగునీటి పైపులైన్‌లకు రంధ్రాలు వేసి కుళాయిలు వేసుకోవడంతో తమకు తాగునీరు అందడంలేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి కాలనీవాసుల దాహార్తిని తీర్చాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు అమృత్‌కుమార్, ఆనంద్, అశోక్, దేవమాత, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కులుమాలలో మంగళవారం నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులు అమ్మవారికి పుష్పపూజ, జలపూజ, గంధపూజ లను నిర్వహించారు. మంగళవారం తెల్లవారు జామున భక్తులు నిప్పులపై నడిచి తమకు అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు. ఉదయం నుంచి నల్లపోచమ్మ దేవాలయంకు భక్తుల తాకిడి పెరిగింది. కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు భోజన సౌకర్యంను ఏర్పాటు చేశారు. రాత్రి భజన కార్యైక్రమాన్ని నిర్వహించారు.


పూజలందుకుంటున్న నల్లపోచమ్మ

రజిత గజవాహనంపై ప్రహ్లాదరాయలు


రజిత గజవాహనంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు రజిత గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారం మార్గశిర పంచమిని పురస్కరించుకుని శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజిత గజవాహనంపై స్వర్ణ అంబారిలో ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. విద్యుత్ కాంతుల మధ్య గజవాహనం ఊరేగుతుండగా భక్తులు జయహో.. గురు రాఘవేంద్ర... విజయహో.. అంటూ జయధ్వనులతో మఠం ప్రాంగణం మార్మోగింది.

నేడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

ఎమ్మిగనూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణశివారులోని కోసిగి రోడ్డులో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త యుజీ కేశవర్ధన మంగళవారం తెలిపారు. ఉదయం స్వామివారికి మలాపకర్షణం స్నానం, పంచామృతాభిషేకం, అష్టోత్తర భస్మార్చన, మహా మంగళహారతి వంటి పూజలు నిర్వహించనున్నారు. శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి కల్యాణోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం పల్లకిసేవ వంటి కార్యక్రమాలు జరగనున్నాయి. స్వామివారి కల్యాణోత్సవంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.


సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలవిరాట్

రైతుల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గార్లదిన్నెలో రైతన్న మీ కోసం- అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి రైతులతో మాట్లాడారు. రైతులు ఏ పంటలను సాగుచేశారు, ఎన్నిఎకరాల్లో సాగు చేశారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుతం ఎలాంటి పంటలను సాగుచేయాలి, ఎలాంటి పంటలను సాగుచేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందనే విషయాలను తెలిపారు. రైతులు సాగుచేసిన పంటలకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధరను అందించిందన్నారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాలా ఆదుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లయ్య, టీడీపీ మండల కన్వీనర్ కె.టి వెంకటేశ్వర్లు, జక్కరయ్య, ఎలిషా, బోయ రామాంజనేయులు, కురువ శివ, వీరేష్, పొలయ్య, ఎంపీడీవో బంగారమ్మ, హౌసింగ్ డీఈ ప్రసాద్, ఏడీఈ మహమ్మద్‌ఖాద్రీ, ఏవో శివశంకర్, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, ఏపీవో విజయమోహన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


గార్లదిన్నెలో రైతులకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి సాధ్యం

కౌతాళం: కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రైతన్న మీకోసం'లో భాగంగా రెండో రోజు మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో మండల టీడీపీ నాయకులతో కలిసి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశారని అన్నారు. 90శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పిస్తున్నదని వ్యవసాయ పరికరాలను కూడా సబ్సిడీ రూపంలో అందజేసిందన్నారు. రైతన్న మీ కోసం కరపత్రాలను ఇంటింటి తిరిగి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, కౌతాళం సొసైటీ అధ్యక్షుడు వెంకటపతిరాజు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, బీజేపీ నాయకులు విజయ్, యంకన్న, జనసేన నాయకులు రామాంజనేయులు టీడీపీ నాయకులు కురువ క్రిష్ణ, గిరి, మూకన్న, మల్లయ్య, వెంకటేష్, మారెప్ప, వ్యవసాయశాఖ ఏడి బాలమద్దిని, మండల వ్యవసాయాధికారి శేషాద్రి పాల్గొన్నారు.


కరపత్రాలను అందిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి

పెద్దకడబూరు: ప్రతి రైతును ఆదుకుంటామని టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని రైతుల ఇంటి దగ్గరకి వెళ్లి అన్నదాత- సుఖీభవ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఖర్చుల కోసం ఏటా రూ.20వేలు కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాలోకి జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బసలదోడ్డి ఈరన్న, మీసేవ ఆంజినేయులు, మల్లికార్జున, ఏసేపు, బసలదోడ్డి మల్లికార్జున, మోట్రు రామాంజినేయులు, అంజి పాల్గొన్నారు..



పెద్దకడబూరు, నందవరంలో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

నందవరం: కూటమి ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాదవరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. నదీకైరవాడీలో టీడీపీ తాలుకా అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జు నదీకైరవాడి వీరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బెస్తా ఈరన్న, శ్రీనివాసులు, మల్ల, వెంకటేశ్వర్లు, పంపయ్య, చాకలి నాగరాజు, నరసింహులు, ఖాజా ఉసేన్, తాయన్న, నరసన్న, వీరనాగుడు, రామాంజినేయులు పాల్గొన్నారు.

దుకాణాల ఏర్పాటుకు స్థల పరిశీలన

ఎమ్మిగనూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన పోస్టాఫీసు, జడ్పీ బాలికోన్నత పాఠశాల మధ్యలో ఖాళీగా ఉన్న మున్సిపల్ స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసేందుకు మంగళవారం మున్సిపల్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఆఖాళీస్థలంలో కొంతమంది చిన్నచిన్న బంకులు వేసుకొని వివిధరకాల వ్యాపారాలు, మెకానిక్ షాపులు నడ పుకుంటున్నారు. మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చుకునేందుకు అధికారులు ఆ స్థలంలో కొత్తగా కొన్ని దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. దుకాణాలు నిర్మిస్తే మున్సిపాలిటీకి భారీగా ఆదాయం పెరిగే అవకాశం ఉండటంతో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించారు. ఎంత మేర స్థలం ఉంది, ఎన్ని దుకాణాలు ఏర్పాటు చేయవచ్చు అనే వివరాలను తెలుసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నందవరం మం డలానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు ఆ స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేయకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ విషయంపై వివరణ కోరేందుకు ప్రయత్నించగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అందుబాటులోకి రాలేదు.


దుకాణాల ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు పరిశీలించిన స్థలం ఇదే..

ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు


కేక్‌ను కట్ చేస్తున్న క్రైస్తవులు

మంత్రాలయం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం, మాధవరం, చెట్నహళ్లి, వగరూరు, తుంగభద్ర, మాలపల్లి, రాంపురం గ్రామాల్లో సపోజ్ క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం రాత్రి క్రీస్తు పుట్టుక ఒక నెల ముందుగా జరిగే నవంబరు 25న సీఎస్‌ఐ చర్చి డివిజనల్ చైర్మన్ రెవ.హెచ్.వేదనాయకం, మాధవరం ఫాస్టర్ జాన్‌వెస్లీ, ఏసయ్య, ఎస్‌డీ రాజన్నల ఆధ్వర్యంలో క్రీస్తు పుట్టుక పై సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. క్రిస్మస్ ట్రీని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీస్తు పుట్టిన లఘునాటిక ప్రదర్శనలు క్రైస్తవ ఆధ్యాత్మిక భక్తి గీతాలు ఆహూతులను అలరించాయి. సంఘ నిర్వాహకులు భూపతి, తిమోతి, పాల్‌రాజు, జగదీష్, దావీదు, దేవపాల్, సుందర్ రాజు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి


మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహిస్తున్న దృశ్యం

కోసిగి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే నాయకత్వ విలువలు, లక్షణాలు విద్యార్థులు అలవర్చుకోవాలని మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమణ అన్నారు. మంగళవారం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాక్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటు హక్కును క్రమ పద్ధతిలో వినియోగించుకున్నారు. నేడు ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపాల్ తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): సమాజంలో బాల్యవివాహాలను అరికట్టడం అందరి బాధ్యత అని ఎంపీడీవో మణిమంజరి, ఏపీఎం హేమలత అన్నారు. మంగళవారం గోనెగండ్లలో బాల్యవి వాహాలపై అవగాహన ర్యాలీ, ఎంపీడీవో కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. సీసీలు ప్రభాకర్, శ్రీనివాసులు, మౌలాలి, జయన్న, హరి, ఎంపీడీవో సిబ్బంది, వడ్ల రాధిక, పాల్గొన్నారు.

గోపుర నిర్మాణం కోసం పూజలు

నందవరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన నందవరంలో మాతా బంగారమ్మ గుడి గోపుర నిర్మాణానికి మంగళవారం పురోహితుడు సుగూరు గోపాల్ స్వామి ఆధ్వర్యంలో పూజ లు చేశారు. భక్తులు గోపురం నిర్మాణం కోసం ఇంటింటా ఇటుకలు ఇచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు


స్థలాన్ని పరిశీలిస్తున్న చిక్కం జానయ్య

గోనెగండ్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు అని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రబాడు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహంను గ్రామంలో ఏర్పాటుచేసి అంటరానితనాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తామ న్నారు. జైబీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్నకుమార్, సోమన్న, హనుమంతు, జాను, హనుమంతు, ఎర్రబాడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య

కౌతాళం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నట్లు కౌతాళం ఎంఈవో-2 శోభారాణి అన్నారు. మండలంలోని కామవరం డిపెప్ పాఠశాల యందు రెండో రోజు కర్నూలు డైట్ కళాశాల విద్యార్థులు పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్షలను నిర్వహించారు.

మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాడాలి

ఎమ్మిగనూరు రూరల్ , నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాడాలని వెలుగు ఏపీఎం జయశ్రీ, ఎంపీడీవో కార్యాలయ ఏవో అనసూయమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం నయాచేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు జాతీయ కార్యక్రమం, జెండర్ సమానత్వం కార్యక్రమం నిర్వహించారు.

దూషిస్తే సహించం


సీఐకి ఫిర్యాదు చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణులపై దూషణలకు పాల్పడితే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ డీఎల్‌వో కరణం గురు రాఘవేంద్ర రావు, ఎమ్మిగనూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రఘునందన్ పేర్కొన్నారు. మంగళవారం వల్లవేలు రమణ అనే గాయకుడిపై పట్టణ సీఐ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణలో డప్పు చంద్రన్న సంస్మరణ సభలో వల్లవేలు రమణ బ్రాహ్మణ జాతిని, వారి అచార వ్యవహనాలను కించపరుస్తూ వాడు, వీడంటూ ఏకవచనంతో సంబోందిస్తూ అవమానించారన్నారు. రమణ పాడిన పాటను యూట్యూబ్ నుంచి తొలగించి, కేసు నమోదు చేయాలని వారు కొరారు. వాసుదేవా నటరాజ శాస్త్రి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

కోసిగి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న అయ్యప్పస్వామి ఆశ్రమంలో మంగళవారం అయ్యప్ప స్వామికి గురుస్వాములు ముత్తురెడ్డిస్వామి, గోవిందురాజుల స్వామి, మూర్తిస్వామి, దానం స్వామి ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు. నిత్యం ప్రతిరోజు అయ్యప్పస్వామి నామస్మరణతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పడి పూజ ముగిశాక మాలధారులకు భిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.